స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 15 సంచిక 118 | హైదరాబాద్ | మంగళవారం | 8-5-1962 | 4 పేజీలు 7 నయాపైసలు

మహబూబ్‌నగరం జిల్లాలో రైతుల స్థితి

హైదరాబాదు, మే 7: మహబూబ్‌నగరం జిల్లాలో భూమిశిస్తు మరియు తకావీ అప్పుల బకాయిల వసూళ్ళకై అనుసరింపబడుతున్న విధానాల గూర్చి ముఖ్యమంత్రి (శ్రీ) సంజీవరెడ్డికి ఆ జిల్లా యొక్క 8 మంది ఎం-ఎల్-ఎ-లు ఇద్దరు ఎం-ఎల్-సి-లు ఒక మెమొరాండాన్ని అందజేశారు.

కొంతకాలమునుండి ఈ జిల్లాలో వంటలు సరిగా పండక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఈ మధ్య వడగండ్ల వానలువడటం అకాలములో గూడా వర్షాలుకురియడంవల్ల పరిస్థితులు ఇంకా చెడిపోయాయని రైతులు ఆర్థిక దుస్థితిలో ఉన్నారని ఈ మెమొరాండంలో వివరింపబడింది.

రానున్న 4 ఏండ్లలో రు. 45 కోట్లపన్నులు

హైదరాబాద్, మే 7: రాష్ట్ర ఆర్థిక వ్యవహారాలకు ప్రణాళికా కార్యక్రమాలను కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నేడు మూడుగంటలు సేపు చర్చించింది. ఈ సమావేశానికి పార్టీ నాయకుడగు ముఖ్యమంత్రి (శ్రీ) సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

మంత్రి మండలి సభ్యులు ఎం-ఎల్-ఎలు, ఎం-ఎల్-సి-లంతా దాదాపు ఈ సమావేశంలో పాల్గొన్నారు. దీనిలో వచ్చే నాలుగు సంవత్సరాలలో ప్రణాళికా ఖర్చులకై రు. 40 నుండి 45 కోట్లమేరకు వేయవలసిన వివిధ పన్నుల గూర్చి చర్చ జరిగిందని తెలుస్తున్నది.

భారత ఉపాధ్యక్షునిగా డాక్టర్ జాకీర్‌హుసేన్ ఎన్నిక

మే 13 న అధ్యక్షునితో పాటు పదవీస్వీకారం

న్యూఢిల్లీ, మే 7

భారత ఉపరాష్ట్రపతిగా డాక్టరు జాకీర్ హుసేన్ నేడు ఎన్నుకోబడ్డారు. జాకీర్ హుసేన్‌కు 568 ఓట్లు రాగా ఈయనకు ప్రత్యర్థి ఎన్. సి. సామంత్‌సిన్హార్‌కు 14 ఓట్లు మాత్రమే వచ్చాయి.

భారత నూతన అధ్యక్షుని ఎన్నికకై ఢిల్లీలోను అన్ని రాష్ట్ర రాజధానులలోను నేడుపోలింగ్ జరిగింది. మే 11 న ఓట్లు లెక్కింపబడుతవి. నూతన రాష్ట్రపతి మే 18 న ప్రమాణ స్వీకారము చేస్తారు.

రాష్ట్రపతిని పార్లమెంటు ఉభయ సభల ఎన్నికయిన సభ్యులు (నామినేట్ చేయబడిన ఆరుగురు జమ్మూ-కాశ్మీరు సభ్యులతోసహా) రాష్ట్రాల శాసనసభలయొక్క 8931 మంది సభ్యులు ఎన్నుకుంటారు. రాధాకృష్ణన్, చౌధరిహరిరామ్, వై-సి-త్రిశూలియా రాష్ట్రపతి పదవికై అభ్యర్థులుగా నిలిచారు.

దేశములోని అన్ని పార్టీలు ద్రవిడ మున్నేత్రకజగంసోషలిస్టుపార్టీమినహా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకై డాక్టరు రాధాకృష్ణన్, డాక్టర్ జాకీర్‌హుసేన్‌ల అభ్యర్థిత్వాల బలపరచినవి- ఈరెండు పార్టీలు మాత్రం నేటిఅధ్యక్ష ఎన్నికలలో పాల్గొనలేదు.

ఉపాధ్యక్షతకు ఎన్నికైన డాక్టరు జాకీర్ హుసేన్ ఐదు సంవత్సరాల కాలము ఈపదవిలో ఉంటారు. రాజ్యసభ చైర్మన్‌గాగూడా వ్యవహరిస్తారు వీరు ఎన్నికైట్టు రిటర్నింగ్ ఆఫీసర్ రాజ్యసభ కార్యదర్శి అరు ఎస్-ఎస్-ముఖర్జీ ఈ సాయంత్రము ప్రకటించారు.

పోలయిన 598 ఓట్లలో 14 ఓట్లు సాంకేతిక కారణాలవల్ల చెల్లలేదు. డాక్టరు జాకీర్ హుసేన్‌కు ఆతని ఎన్నిక వార్త టెలిఫోన్ ద్వారా తెలుపబడింది మే 19న ఈతను నూతన అధ్యక్షుని చెంట అధికారాన్ని స్వీకరిస్తారు. 65 సంవత్సరాల వయస్సుగల జాకీర్ హుసేన్ భారత రెండవ ఉపాధ్యక్షునిగా డాక్టరు రాధాకృష్ణన్ స్థానాన్ని ఆక్రమిస్తున్నారు.

శాసన మండలికి ఏర్పడిన ఖాళీలు

పోటీకి మరో ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థుల స్థిరీకరణ

హైదరాబాదు, మే 7

రాష్ట్ర శాసన మండలికి ఏర్పడిన ఖాళీలకు పోటీ చేయడానికి మరో ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థులు నెలకొల్పబడినారు- వారి పేర్లు ఇవి:-

టి-రామమూర్తి (శ్రీకాకుళం)
ఎం- చెన్నకేశవరెడ్డి (కరీంనగర్)

ఇంకా శ్రీకాకుళం, నల్లగొండ, విశాఖపట్నంలకయి మరో ముగ్గురు అభ్యర్థుల నెలకొల్పవలసి ఉన్నది-

రాష్ట్రపతి ఎన్నికకై పోలింగ్

261 మంది శాసనసభ్యులచే ఓటుహక్కు వినియోగం

హైదరాబాదు, మే 7

రాష్ట్ర శాసనసభ యొక్క 301 సభ్యులలో 261 మంది మరియు ఒక ఎం-పి- భారత అధ్యక్షుని ఎన్నిక సందర్భముగా నేడు తమ ఓటు హక్కును ఇక్కడ వినియోగించుకున్నారు. 8 మంది కాంగ్రెసు ఎం-ఎల్-ఎ-లు నేడు ఈ ఓటింగులో పాల్గొనలేక పోయినారు- వీరిలో ఆరుగురు వచ్చిన రైలు 11 గంటలు ఆలస్యంగా హైదరాబాద్‌కు చేరింది. కాంగ్రెసుపార్టీ చీఫ్‌విప్ సుబ్బరాజు రాష్ట్రపతి పదవికయి కాంగ్రెసు అభ్యర్థి అరు డా॥ ఎస్-రాధాకృష్ణన్ ప్రతినిధిగా పోలింగ్ స్టేషన్‌లో ఈ ఓటింగు జరిగేప్పుడు ఉన్నారు- భారత అధ్యక్షుడనికై పోటీచేస్తున్న మిగతా ఇద్దరు ఇండిపెండెంటు అభ్యర్థులకు హాజరు ప్రతినిధులుగా ఎవరూ లేరు-



విస్తృత పౌరసేవాధార పథకానికి సంబంధించిన వివిధ శాఖాధిపతుల, మండలాభివృద్ధి అధికారుల, పంచాయితీ సమితుల అధ్యక్షుల ప్రథమ సమావేశం మే 5వ తేదీన జూబిలీ హాలులో జరిగింది. ప్రణాళికలు, పంచాయతీ రాజ్య శాఖలమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి యీ సమావేశాన్ని ప్రారంభించారు.

కేంద్ర బడ్జెటుపై 4 రోజుల చర్చ ప్రారంభం

పన్నుల భారం మధ్య తరగతిని సామాన్యులను అణచి వేస్తున్నదని విమర్శ

న్యూఢిల్లీ, మే 7

కేంద్ర బడ్జెటుపై లోకసభలో నేడు నాల్గురోజులచర్చ ప్రారంభమైనది. కమ్యూనిస్టు గ్రూపు నాయకుడు ఎ. కె. గోపాలన్ ఆర్థికమంత్రి బడ్జెటు ప్రతిపాదనల తీవ్రంగా విమర్శించారు.

బడ్జెటు ప్రతిపాదనలో సాంఘిక నీతి ఏమి జాప్యించదని, ప్రభుత్వం తాను ప్రకటించే సోషలిజం ఆదర్శాల సాధనకు ఏ మాత్రం ఉత్సాహాన్ని కనబరచలేదని ఈ ప్రతిపాదనలు వ్యక్తంచేస్తున్నాయని గోపాలన్ లోకసభలో విమర్శించారు.

నేటి చర్చలో కాంగ్రెసు సభ్యుడు అన్సాల్ హార్వానీగూడా ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రతిపాదనలు తీవ్ర నిరుత్సాహాన్ని కలిగించాయని విమర్శించాడు నెహ్రూ ఆలోచనలు సోషలిజంవైపు ఉన్నా ఆతను రైటిస్టుల సమూహంలోనే ఉన్నాడని పరిస్థితులు ఇదే విధముగా కొనసాగినంతకాలము దేశానికి నిరాశ అంధకారం తప్పవని హార్వానీ అన్నారు నేడు చర్చలో పాల్గొన్న ఇతర కాంగ్రెసు సభ్యులు ఆర్థిక మంత్రి బడ్జెటు ప్రతిపాదనల సాధారణంగా సమర్థించారు మాజీ మంత్రి ఎ. సి. గుహ అదనముగా వేయబడిన పన్నులు తప్పనిసరివని అన్నారు.

కేంద్ర బడ్జెటు పారిశ్రామికవేత్తలకు. వ్యాపారస్తులకు అధికంగా అనుకూలముగా ఉన్నదని గోపాలన్ విమర్శించ పి-ఎస్-పి- ప్రతినిధి హెచ్-వి- కామత్ ఈ బడ్జెటు మధ్యతరగతి మరియు సామాన్యప్రజల పూర్తిగా అణచివేస్తున్నదన్నారు- అవసర వస్తువుల ధరలు విపరీతముగా పెరుగుతున్నా ప్రభుత్వము వాని నిదుపుచేయలేకపోతున్నదన్నారు.

శ్రీమతి గాయత్రీదేవి (స్వతంత్ర) కొత్తపన్నుల భారము మధ్యతరగతి మరియు పేదప్రజలమీదే పడుతున్నదన్నారు- పెన్షన్‌కు హక్కు ఉన్నవాయి పెన్షన్ల వదలుకుంటే మాజీ సంస్థానాధీశులు ప్రీవిపర్సుల వదలుకోగలరని వారించారు.

ఖర్చులను రద్దు చేయడాన్ని రామేశ్వర్ శాంతియా (కాంగ్రెసు) సమర్థించాడు-

అదేపనిగా సిబ్బంది ఇబ్బందులు చెబితే-

డి. డి. టి. కి దోమలు లెక్కచేయనట్లు పరిస్థితి ఏర్పడగలదట

(మా వి)

హైదరాబాద్, మే 7

యాంటి బయాటిక్స్ అధిక వాడకంవల్ల కొన్నాళ్ళకు వాటి ప్రభావం లేకుండా పోతుందని వైద్య నిపుణులు భయపడుతున్నారు. డి. డి. టి. ని ఎక్కువగా వాడడం ప్రారంభించిన తరువాత దోమలమీద దాని ప్రభావం లేకుండా ఉన్న విషయం మనమెరిగినదే. అలాగే ఉద్యోగులు కూడా తమ కష్టనష్టాలు ఇబ్బందులు అదేపనిగా చెప్పడం ప్రారంభిస్తే ప్రభుత్వం కూడా వినడానికి అలవాటు పడిపోయి మాత్రం ప్రభావితం కాని రోజులు రాగలవు. అని నిన్న ప్లానింగ్ మంత్రి డా॥ ఎం-చెన్నారెడ్డి ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ల సంఘ వార్షికోత్సవములో ప్రసంగిస్తూ చమత్కరించారు.

60 కిలోమీటర్లదూరం పదేళ్ళు నడిచిన కారు

తాడేపల్లిగూడెం, మే 7

విజయవాడలో 1952 మే 15న ఏలూరులోని ఒక ఆటోమొబైల్ పోస్టుచేసిన కార్డు 1962 ఏప్రిల్ 18 న ఆయన చేరింది- విజయవాడ-ఏలూరుల మధ్యదూరం 60 కిలోమీటర్లు- ఈ రెండు చోట్ల ఒకగంట 2 నిమిషాలలో రైలుపై వెళ్ళవచ్చు-

కాంగ్రెసు అధ్యక్షతకు బహుశా శ్రీమతి ఇందిర ఎన్నిక

జూన్ 5, 6 లలో ఎ. ఐ. సి. సి సమావేశం

న్యూఢిల్లీ, మే 7

ఎ-ఐ-సి-సి- సమావేశము పర్యవేక్షణ ఆడిటోరియంలో జూన్ 4, 5 తేదీలలో ముఖ్యముగా కాంగ్రెసు నూతనాధ్యక్షుని ఎన్నికకయి జరుగుతుందని కాంగ్రెసు కార్యదర్శి సాదిఖలీ నేడు ప్రకటించారు.

ఆతెండా నిర్ణయానికయి కాంగ్రెసు కార్యవర్గము కూడా యీ సందర్భముగా సమావేశమగుతుంది-

శ్రీమతి ఇందిరా గాంధినే కాంగ్రెసు అధ్యక్షతను స్వీకరించాల్సిందిగా కోరగలరనుకుంటున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు డా॥ ప్రసాద్ శుభాకాంక్షలు

పంచాయత్ రాజ్య విజయాన్ని ఆకాంక్షిస్తూ శ్రీ అంకినీడుతో ముచ్చటింపు

న్యూఢిల్లీ, మే 7

కృష్ణాజిల్లా పరిషత్ అధ్యక్షుడు, లోకసభా సభ్యుడునగు శ్రీ ఎం. అంకినీడు నిన్న రాష్ట్రపతి డా॥ ప్రసాద్‌ను కలిసి ఆంధ్ర ప్రదేశ్‌లో పంచాయతీ రాజ్యపథక ప్రగతిని గురించి చర్చించారు.

జిల్లాపరిషత్తుల విజయవాతకృషికి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు డా॥ ప్రసాద్ తన శుభాకాంక్షలను ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు శ్రీ అంకినీడు ద్వారా అందజేశారు.

నిన్న దేశములోని వివిధ సంస్థలకు చెందినవారు 2 వేల మంది డా॥ రాజేంద్రప్రసాద్‌ను కలిసి ఆయన రాష్ట్రపతి పదవినుండి వైదొలుగుతున్న సందర్భంగా తమ వీడ్కోలు శుభాకాంక్షలు అందజేశారు. ఆయన విశ్రాంతి జీవితం సుఖమయంగా కొనసాగాలని వారు ఆకాంక్షించారు.

చరఖామండలి ప్రతినిధులు తకళీలు పడుతూవచ్చి మొట్టమొదట రాష్ట్రపతి డా॥ ప్రసాద్‌ను సందర్శించారు రాష్ట్రపతికూడా నూలు వడికారు. తర్వాత రాష్ట్రభాషా ప్రచార సమితి ప్రతినిధులు కేంద్రమంత్రి శ్రీ కె. వి. రెడ్డి నాయకత్వానవచ్చి కలిశారు. వివిధ రాష్ట్రాలనుండి 600 మంది ఆర్యసమాజీకులు, భారత స్కౌట్లు గైడ్ల సంస్థకు చెందిన బాలబాలికలు కూడా వచ్చి డా॥ ప్రసాద్‌ను అభినందించారు.

అంగ వికలులకు భారత ప్రభుత్వ స్కాలరుషిప్పులు

దరఖాస్తులకు గడువుతేదీ జూన్ 30

న్యూఢిల్లీ, మే 7

గుడ్డి, చెవిటి విద్యార్థులు, బాల్యంలోనే అంగవైకల్యం పొందిన విద్యార్థులు ఉన్నతవిద్య లేదా సాంకేతిక లేదా వృత్తి శిక్షణకయి స్కాలర్‌షిప్పులకోసం దరఖాస్తులు పెట్టుకోవలసిందని భారతప్రభుత్వం కోరింది. ఈ స్కాలర్‌షిప్పు ఒక సంవత్సరం వరకు ఉంటుంది. ఒక ప్రత్యేక విద్యా దశను పూర్తిచేయడానికి ఒక సంవత్సరం తర్వాత మరొక సంవత్సరం ఈ స్కాలర్‌షిప్పును పొడిగించే అవకాశము కూడా ఉన్నది. గ్రుడ్డి, చెవిటి విద్యార్థుల విషయంలో నిర్ణీత వయః పరిమితి 16 నుంచి 30 సంవత్సరాలు బాల్యంలోనే అంగవికలులైన విద్యార్థుల విషయంలో వయఃపరిమితి 12 నుంచి 30 సంవత్సరాలు.

దరఖాస్తు ఫారాలు ఉత్తరప్రదేశ్, పంజాబ్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఢిల్లీ రాష్ట్రాలలో ఆయా రాష్ట్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖలకు, కేంద్ర పాలిత ప్రాంతాలలో సహా మిగతా అన్ని రాష్ట్రాలలోను ఆయారాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖలకు వ్రాసి తెప్పించుకోవచ్చు.

ఈ దరఖాస్తులు 1962 జూన్ 30 తేదీలోగా ఆయా రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖలకు లేదా సాంఘిక సంక్షేమ శాఖలకు అందాలి.

ఉత్తర కటాంగాలో సమరవార్త ఖండన

కాంగో సమాచార మంత్రిచే

లియోపాల్డ్‌విల్, మే 7

ఉత్తర కటాంగాలో కటాంగా సేనలకు, కాంగో కేంద్రప్రభుత్వ సేనలకు యుద్ధము సాగుతున్నట్లుమోన్న వెల్లడిన వార్తల్ని కాంగోసమాచార మంత్రి జోసెఫ్ ఇలియో నిన్న ఖండించాడు. ఉత్తర కటాంగాలో పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నదని ఆతడన్నాడు.

బదరీనాథ్ క్షేత్రం

తిరిగి యాత్రికుల ప్రవేశానికై తెరువబడిందట

డెహ్రాడూన్, మే 7

వేద మంత్రోచ్చారణల మధ్య నిన్న బదరీనాథ్ క్షేత్రాలయం భక్తుల ప్రవేశానికి తెరువబడింది. నిన్న ఈ ఉత్సవానికి 6 వేల మంది యాత్రికులు హాజరయ్యారు. 16000 అడుగుల ఎత్తున హిమాలయాల్లోఉన్న యీ క్షేత్ర నగరం ఇప్పటికి హిమాచ్ఛాదితంగానే ఉంటున్నది.

హృషీకేశ్‌నుండి దాదాపు 8 వేల మంది యాత్రికులు బదరీనాథ్‌కు ప్రయాణమై వెళ్ళారు. కేదారనాథ్‌లో కూడా ఆలయం భక్తుల ప్రవేశానికి వారంరోజుల క్రితం తెరువబడింది. ప్రయాణీకుల్ని తీసుకువెళ్ళడానికి తగినన్ని కారులు లేవని టెహరీ గర్వాల్ మోటార్ ఓనర్ల యూనియన్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

రవాణా సౌకర్యాలు అభివృద్ధి పరిచే అవకాశాల పరిశీలనకై యూపి ప్రభుత్వ రవాణా శాఖాధికారులు బదరీనాథ్ రూట్‌లో పర్యటిస్తున్నారు.

మొత్తం కాశ్మీర్ భారతదేశానిదే

పాక్-చైనాలకు సరిహద్దు సంప్రదింపులు జరిపేహక్కులేదని శ్రీ నంబూద్రిపాద్

త్రివేండ్రం, మే 7

"మొత్తం కాశ్మీర్ అంతా భారతదేశానికి చెందినదే సరిహద్దుల విషయంలో సంప్రదింపులు జరిపే అధికారం ఎవరికీ లేదు" అని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ. ఎం. ఎస్ నంబూద్రిపాద్ ప్రకటించారు.

జాతీయ కౌన్సిల్ సమావేశానికి హాజరై శ్రీ నంబూద్రిపాద్ నేడే తిరిగి వచ్చారు.

పాకిస్థాన్, చైనాలమధ్య సరిహద్దు సంప్రదింపులను గూర్చిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ శ్రీ నంబూద్రిపాద్ తమ అభిప్రాయం వెల్లడించారు. ఈ విషయమై 1961 లోనే భారత కమ్యూనిస్టుపార్టీ తీర్మానంచేసిఉందనీ మొత్తం కాశ్మీర్ అంతా భారతదేశానిదేనని తమ అభిప్రాయమనీ ఆయన చెప్పారు

నేతాజీ మరణించినట్లే

న్యూఢిల్లీ, మే 7

నేతాజీసుభాష్‌చంద్రబోస్ అదర్శాన్ని గురించి ఇంకా విచారణ జరిపించాల్సిన అవసరమేమీలేదని యిప్పటికి లభించిన సమాచారాన్ని బట్టి తేలుతున్నదని నేడు లోకసభలో ప్రధాని శ్రీ నెహ్రూ ఒకప్రశ్నకు జవాబుగా చెప్పారు.

విమాన ప్రమాదంలో నేతాజీమరణించారనే అత్యధికుల సాక్ష్యం వలన తేలుతున్నదని ఆయన అన్నారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రణాళికా అవసరాలు

పి.సి.సి. మరియు లెజిస్లేచర్ కాంగ్రెస్‌పార్టీ కార్యవర్గాల పరిశీలన

హైదరాబాద్, మే 7

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మరియు ప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కార్యవర్గాలు నేటిఉదయం పి. సి. సి అధ్యక్షులు శ్రీ. బ్రహ్మయ్య అధ్యక్షతన సమష్టి సమావేశాన్ని జరిపి రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న పెక్కు సమస్యల చర్చించాయి. మూడవ ప్రణాళిక రాష్ట్రఆర్థిక వనరులగూర్చి పరిశీలించడం జరిగింది. వ్యయంలో పొదుపుఅనవసరమైన ఖర్చులతగ్గించాలని ఈసమావేశంలో పలువురుకోరారు. భూమిశిస్తు మరియు అప్పుల బకాయలన్నీ వసూలుచేయబడాలని కొత్త పన్నులు వేసే అవకాశాల పరిశీలించాలని ప్రస్తుత పన్నుల వ్యవస్థను పరిశీలించి దాన్ని సవ్యమైన రీతిలో పునర్నిర్మాణం చేసేందుకు తగుసూచనల చేయడానికి ఉపసంఘాలకమిటీలు వేయాలని భూమిశిస్తును ఒకేధంగా వేయాలని ఇప్పుడున్న టులు వివిధరూపాలలో వేయరాదని అమ్మకం పన్నును ఒక స్థాయిలో వేయాలని పరోక్షపన్నులు ఇంకా వేసేఅవకాశాల పరిశీలించాలని ఈ సమావేశంలో పలుసూచనలు వచ్చాయి.

రూర్కేలాలో అధిక ఉక్కు ఉత్పత్తి

న్యూఢిల్లీ, మే 7

రూర్కేలా ఉక్కుకర్మాగారంలోని ఉక్కు తయారీ షాపులో ఈనాటి పుదయంవరకు 24 గంటలలో 2.081 మెట్రిక్ టన్నులఉక్కు కడ్డీలు ఉత్పత్తి అయ్యాయి. ఇంతటి అధిక ఉత్పత్తి సాధించడానికి ఈ షాపులో రోజంతా నిర్విరామంగా పని జరిగింది.

ప్రస్తుతం రెండు బ్లాస్టు ఫర్నేసులు మాత్రమే పనిచేస్తున్నాయి. ఈ దృష్ట్యా ఇప్పటి ఉత్పత్తి దానికి నిర్ణయించిన ఉత్పత్తి శక్తిని మించింది.

మూడవ బ్లాస్టు ఫర్నేసులో 19 కి జూన్ నెలనుంచి ఉత్పత్తి ప్రారంభమవుతుందని ఆశిస్తున్నాను.

ఉత్తర లావోస్‌లో పోరాటం

నాంధానగరం పతనం కాలేదని ఫామినోసవాన్

సింగపూర్, మే 7

ఉత్తర లావోస్‌లోని నాంధానట్టణము విప్లవకారులకు వశములాలేదని లావోస్ ఉపప్రధాని జనరల్ ఫామినోసవాన్ నేడక్కడ తెలిపాడు.

నాంధా నగరమువద్ద భీషణ సమరముసాగిందనీ ఆ నగరము పతనమైందనీ నేడు కొన్ని వార్తలు వచ్చాయి.

లావోస్ ప్రధాని ప్రిన్స్‌బోన్‌వోం వాయుకళ్వాన కౌలాంపూర్ వెడుతున్న సమ్మేళనసంఘ సభ్యుడుగా ఫామినోసవాన్ ఇక్కడికి వచ్చారు

ఈ అధికారులు మే 9 నాటికి తిరిగి వియంటైన్ చేరుకోవాల్సివుంది ఒకవేళ అత్యవసర పరిస్థితు లేర్పడితే కౌలాలంపూర్‌లో వీరుఎక్కువకాలం ఉండకుండా తిరిగి వెళ్ళిపోతారు.

ట్రక్కు ప్రమాదంలో ముగ్గురి మృతి

కటక్, మే 7

పూల్‌బనిశిల్లాలోని కలింగ్‌ఘాట్ సమీపములో గత వారము జరిగిన ట్రక్కుప్రమాదములో పోలీసు అసిస్టెంటు సబ్ ఇనస్పెక్టరు మరో ఇద్దరు చనిపోగా ఇద్దరు తీవ్రముగా గాయపడినారు- ఈ ప్రమాదములో పోలీస్ అసిస్టెంటు ఇనస్పెక్టర్ ఒక వ్యాపారి వెంటనే మరణించగా ఫారెస్టు చౌకీదారు భుజ్‌నగర్ ఆస్పత్రిలో మరణించాడు-

మైసూర్ శాసనసభకు శ్రీ నిజలింగప్ప ఎన్నిక

బెంగుళూర్, మే 7

మయిసూర్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు ఎస్. నిజలింగప్ప చాగల్‌కోట్ నియోజకవర్గం నుండి మయిసూర్ శాసనసభకు జరిగిన ఉపఎన్నికలో ఎన్నుకోబడినారు. ఈతనితో పోటీచేయ తలపడిన ఐదుగురు అభ్యర్థులు పోటీనుండి ఉపసంహరించుకున్నారు

రాష్ట్రప్రగతికి భారీ పరిశ్రమలే కావాలని లేదు

మధ్యరకం లఘుపరిశ్రమల ఏర్పరచుకోవచ్చునని ముఖ్యమంత్రి అభిప్రాయం

హైదరాబాదు, మే 7

భారీ పరిశ్రమలపైననే ఏ రాష్ట్ర అభివృద్ధి ఆధారపడి ఉండదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి తెలిపారు.

ఆంధ్ర చేంబర్ ఆఫ్ కామర్స్ స్థానిక సంఘాలమీటింగ్ సభ్యులు మరియు ఉపాధ్యక్షులు శ్రీ ఎమ్ హరిశ్చంద్రప్రసాద్ ముఖ్యమంత్రికి రాష్ట్రమంత్రిమండలి సభ్యులకు ఇచ్చిన విందులో పాల్గొంటూ బిహార్ రాష్ట్రంలో చాలా భారీ పరిశ్రమలున్నా అక్కడ వ్యక్తి సగటు ఆదాయం తక్కువేనని అదే పంజాబ్‌లో మధ్యతరహా మరియు లఘు పరిశ్రమలున్నాయనీ ఆ రాష్ట్రంలో వ్యక్తి సగటుఆదాయం అధికంగా ఉన్నదని ముఖ్యమంత్రి వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో మధ్యరకం మరియు లఘు పరిశ్రమల విరివిగా ఏర్పాటు చేయవలసివుందని మనది పేద దేశం కావున అమెరికా లాంటి పెద్ద దేశాల పద్ధతిలో ఆలోచించరాదన్నారుపేదీరు. పాశ్చాత్యం సాయశక్తులా పారిశ్రామిక వేత్తలకు తోడ్పడగలదని పేరికి ఎట్టి సౌకర్యం కలుగచేసినా ప్రజా ప్రయోజనాలకు భంగకరంకాని విధంగానే చూపబడుతుందని చెప్పారు. ఇప్పుడుఏర్పడిన విద్యుచ్ఛక్తి మరియు బొగ్గుకొరత త్వరలో తీరిపోగలదని రెండు మూడేండ్ల లోమనకు చాలినంత విద్యుచ్ఛక్తి లభించగలదని అన్నారు.

క్రిస్టమస్ దీవినుండి అణ్వాస్త్ర ప్రయోగాలు

వాషింగ్టన్, మే 7

పసిఫిక్ ప్రాంతంలోని క్రిస్టమస్ దీవిలో నిన్న అమెరికా పోలారిస్ జలాంతర్గామినుండి ఒక అణ్వస్త్రాన్ని ప్రయోగించింది అమెరికా తిరిగి ప్రయోగాలిక్కడ పాల్గొంటించిన విమ్మట ఇది 5 ప్రయోగం. అమెరికా పోలారిస్ జలాంతర్గామిపై 16 అణ్వస్త్రక్షిపణుల్ని ఉంచవచ్చు. అలాంటి పోలారిస్ జలాంతర్గాములు అమెరికాకు 5 ఉన్నాయట.

ఇటలీ అధ్యక్షుడుగా సెగ్నీ ఎన్నిక

రోమ్, మే 7

ఇటలీ క్రిస్టియన్ డెమొక్రటిక్ విదేశాంగమంత్రి మాజీ ప్రధాని అగు ప్రొఫెసర్ అంటోనియో సెగ్నీ (71) గత రాత్రి ఇటలీ అధ్యక్షపదవికి ఎన్నికయినారు.

7 సంవత్సరాల పదవీకాలం ముగిసి సందున శుక్రవారము నుండి ప్రస్తుత అధ్యక్షుడు సెనాటర్ గియొవాన్నీ లియోనీ వైదొలుగుతారు.

సెగ్నీకి ప్రత్యర్థికన్న 109 పార్లమెంటరీ ఓట్లు అధికముగా వచ్చాయి.

అయుధాల పోటీని మానాలి

పాక్ పశ్చిమ రాజ్యాలకు ఉదాంట్ విజ్ఞప్తి

ఉప్సలా, మే 7

సమితి శాశ్వతిక ప్రధాన కార్యదర్శి ఉథాంట్ పాక్ పశ్చిమ రాజ్యాలు ఆయుధాల పోటీని మానాలని కోరారు.

శాంతి కొరకై ఇప్పుడు ప్రపంచ ప్రజ ఆశపెట్టుకొని ఉన్నారని ఇది ప్రపంచ రాజ్యాల శక్తి సమతూకంగా నిర్వహించడంలోనే ఉంటుందన్న ఆశ ఇప్పుడు అడియాసగా మారుతున్నదని ఉప్సల విశ్వవిద్యాలయంలో ప్రసంగిస్తూ తెలిపారు. .....

గయజిల్లాలో వివిధ ప్రమాదాలమృతులు

గయ మే 7

గత వారం గయ జిల్లాలో అగ్ని ప్రమాదాలు సిడుగుపాటు రైలు రోడ్డు ప్రమాదాలు 21 మంది మరణించారు చకాన్ గ్రామంలో రగిలిన అగ్ని ప్రమాదంలో 80 ఇండ్లు ముదురలి శ్రీ ఆమెమునిషి నుమరాలు పశువులు దగ్ధమైనారు. బాదోకరా గ్రామంలో మరో ఇద్దరు అగ్ని ప్రమాదానికిగురై చనిపోయారు.

.....

పారిశ్రామిక సంబంధాల సమావేశం

హోసలూలూలో ఇండియా ప్రతినిధుల కృషి

హోసలూలూ, మే 7

ఇక్కడ ఏప్రిల్ 16 నుంచి జరుగుతున్న పారిశ్రామిక సంబంధాల అంతర్జాతీయ సమావేశంలో పాల్గొంటున్న 10 మంది ప్రతినిధులలో ఇద్దరు భారతీయులు. ఈ సమావేశం మే 18 న ముగిసింది

శ్రీ అశోక మెహతా, ఆగ్రా యూనివర్శిటీలో సోషల్ సైన్సెస్ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రొఫెసర్ ఏ. ఎస్ మాథుర్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

హవాయి యూనివర్శిటీలోని ప్రాక్పశ్చిమ కేంద్రం శాలూకు ఎడ్వాన్స్‌డ్ ప్రొఫెషనల్ ఇన్‌స్టిట్యూట్ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది దీనికి ఇండియా, అమెరికా, ఆస్ట్రేలియా న్యూజీలెండ్, జపాన్, కెనడాదేశాల ప్రతినిధులు వచ్చారు వీరు పారిశ్రామిక సంబంధాల పరిశోధన సమస్యలు గురించి, కార్మిక వివాదాల నివారణ, పరిష్కారాలకు సంబంధించిన సమస్యలను గురించి చర్చించారు

ఈ సమావేశం మొదటివారంలో ప్రతిదేశంలోని సాధారణ కార్మిక యజమాని పరిశోధన పద్ధతులను సమీక్షించి వాటిని గురించి చర్చలు జరిపారు. గతవారంలో కార్మిక వివాదాల నివారణ, పరిష్కార పద్ధతులు విధానాలు గురించి చర్చించారు. ఒప్పందాలు, శాసనాలు, అవార్డులు, గురించి ముఖ్యంగా వీరు చర్చించారు. ఆయా దేశాల పద్ధతులలోగల తేడాలను, నిర్ణయాలుచేసే పద్ధతులను, వాటిని బాగా అర్థంచేసుకుని అభివృద్ధి పరిచే దృష్టితో ప్రాథమిక పరిశీలన చేస్తారని భావించబడింది.

ప్రతిపక్ష ప్రతినిధి తన పక్షు ఆసక్తిగల అంశాలమీద క్లుప్తంగా నివేదిక తయారు చేశారు

శ్రీ మాథుర్ తన నివేదికలో, పారిశ్రామిక సంబంధాల పరిశోధన స్వాతంత్ర్యం వచ్చినతర్వాత కార్మిక సమస్యలపట్ల ఇండియా చాల శ్రద్ధ చూపుతున్నదని తెలిపారు.

.....

చేతివృత్తుల శిక్షణ బోధకుల సంస్థ

హైదరాబాదులో సమితిప్రత్యేక నిధి సహాయంతో ఏర్పాటు

కోయంబత్తూరు మే 7

హైదరాబాదు, మద్రాసు బూధియానాలలో మూడు చేతివృత్తుల శిక్షణ బోధకుల సంస్థలు స్థాపించబడుతాయని అంతర్జాతీయ కార్మిక సంస్థ ఆసియా శాఖ డైరెక్టర్ శ్రీ వి-కె-ఆర్- మీనన్ నిన్న యిక్కడ తెలిపారు ఈ సంస్థలకు ఐక్యరాజ్య సమితి ప్రత్యేక నిధి నుండి ధన సహాయము లభిస్తుంది.

ఇటువంటి సంస్థలు కలకత్తా కాన్పూరులలో యీవరకే స్థాపింపబడి నడుస్తున్నాయి.

మద్రాసు, కాన్పూరు, కలకత్తాలలో మూడు పాతియ కార్మిక సంస్థలు కూడా ఏర్పాటు కాగలవని శ్రీ మీనన్ చెప్పారు.

.....

ఖైరతాబాదు హనుమాన్ మందిర్ నిర్వహణ సంఘం

హైదరాబాదు, మే 7

స్థానిక హనుమాన్ మందిరమును పునరుద్ధరించి దానిని నిర్వహించుటకు ఖైరతాబాదు మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యాన 15 మంది సభ్యులతో కూడిన ఒక సంఘమేర్పాటు చేయబడినది. శ్రీ చతుర్భుజ్ యీ సంఘ అధ్యక్షులుగా వ్యవహరిస్తారు

శుభకృత్ సం॥ వైశాఖ శు॥ పంచమి రా 2.45 తర్వాత పా 8-24 వర్జ్యం లేదు
(శాలివాహన శకము: 18-2-1884)
8-5-1962 మంగళ వారము

"శ్రద్ధ రవితనయ సాత్త్వికి బోధ్యవ్యాప్తి శుభముం బొనరించు మనశ్శుద్ధి స్వరూప దానిం బ్రబుద్ధుండు హాటించు ఊ వెపురు షాత్మికంగన్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్. నెం. 35280
8 మే 1962
మంగళ వారము

పాకిస్తాన్‌కు పరాజయం

పాకిస్తాన్ కోరికోరి సమావేశపరిచిన భద్రతా సమితి సమావేశము నిరవధికముగా వాయిదా వేయబడినది. కాశ్మీర్ సమస్యను చర్చించుటకు భద్రతాసమితి సమావేశము వెంటనే జరుగవలెనని జనవరి నెలనుండి పాకిస్తాన్ తీవ్రముగా ప్రయత్నించినది. కాశ్మీర్ ప్రాంతములో భారత రక్షణ బలాలవలన తమ దేశభద్రతకే అత్యంతమైన ప్రమాదము యేర్పడిట్లు పాకిస్తాన్ ఉన్మత్త ప్రలాపాలు గావించినది; కొంపలు ముంచుకపోయినట్లు గోలచేసినది; అంతర్జాతీయ శాంతికి భారత బలాల మోహరింపువలన హానికలుగ నున్నట్లు పాకిస్తాన్ అభూతకల్పనలు చేసినది. భద్రతాసమితి తత్తుణమే జోక్యము కలిగించుకొని కాశ్మీర్ ప్రాంతములో భారత సేనల వలన తలయెత్తిన యుద్ధ భయాన్ని తొలగించ వలసినదిగా పాకిస్తాన్ మొరపెట్టుకున్నది. ఇదంతా పాకిస్తాన్ నటనయని, పాకిస్తాన్ ప్రొద్దుపోకుండా ఆడుచున్న కపట నాటకమని విజ్ఞులైన వారందరికి తెలుసును. ఎవరైనా యీ సత్యాన్ని తెలుసుకోకుండా పాకిస్తాన్ చేష్టలవలన మోసపోయి యుండినచో యిపుడైనా వారికి వాస్తవ విషయ వివేచన, విచక్షణ కలుగకమానదు. జనవరి గడచిపోయి యిప్పటికి నాలుగు నెలలు గడచినవి. పాకిస్తాన్ ప్రచారము చేసినట్లు భారతదేశము యెట్టి సైనిక చర్యను గైకొనలేదు. శాంతికి భంగము కలిగించే యెట్టిసైనిక సాహసానికి మనదేశము ఒడిగట్టలేదు.

భద్రతా సమితి సమావేశములో పాకిస్తాన్ ప్రతినిధి నాలుగయిదు గంటలు మాట్లాడినా అందులో ఒక్కటికూడా కొత్త సంగతి లేదు; కొత్త వాదనలు లేవు. అంతాపాతకథే; అన్నీ పొల్లుమాటలే, చెప్పిన మాటలే చెప్పి, పదిహేనుసంవత్సరాలనుండి పాడిన పాతపాటనే శ్రుతులు గూడ మార్చకుండా పాడి పాకిస్తాన్ ప్రతినిధి భద్రతాసమితి సభ్యులకు విసుగును, తలనొప్పిని కలిగించినాడు. పాకిస్తాన్ ప్రతినిధి ఉపన్యాసము పూర్తిగా బెదరింపుల మయము. ఒకప్రక్క భద్రతాసమితి సమావేశము కావలెననిధర్మపన్నాలు వల్లించుచే మరొక ప్రక్క పాకిస్తాన్ సమర సన్నాహాలు చేయుచున్నది. భద్రతాసమితిలో పాకిస్తాన్‌కు విశ్వాసములేదని పాక్ ప్రతినిధి ఉపన్యాసమేస్పష్టముగా వెల్లడించుచున్నది. పాకిస్తాన్‌కు నీతినియమాలు అన్నవి లేవు. తమ లక్ష్యాన్ని సాధించుకొనుటకు పాకిస్తాన్ యెట్టి ఏహ్యమైన పనిని చేయుటకైనా సిద్ధముగా నున్నది. అమెరికా అడుగుజాడలలో అన్ని సైనిక ఒడంబడికలలోను పాకిస్తాను సభ్యత్వము స్వీకరించినది. ఈ సైనికఒడంబడికలకు, సంధులకు బద్ధవిరోధియైన కమ్యూనిస్టు చైనాతో పాకిస్తాన్ మరొకవంక చేతులు కలుపుచున్నది. ఈ విచిత్రమైన కలయిక మనకేకాదు పాకిస్తాన్‌కు అండగానున్న అమెరికా, బ్రిటన్‌లకే ఆశ్చర్యాన్ని కొంత ఆగ్రహాన్ని, ఆందోళనను కలిగించుచున్నవి.

భారత దేశమునకు సంబంధించి నంతవరకు కాశ్మీర్ సమస్య అనునది యేదియును లేదని చెప్పవచ్చును. ఉన్నది ఒక్కటే సమస్య; అది పాకిస్తాన్ దురాక్రమణ సమస్య; పాకిస్తాన్ పట్టపగలు బందిపోటు దొంగవలె. దాదాపుడిగానివలె పదిహేను సంవత్సరాల క్రిందట మనదేశములోని అంతర్భాగమైన జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రములో దౌర్జన్యాలు గావించినది, అమానుషమైన హత్యాకాండ జరిపినది, మానభంగాలు చేసినది, ధనధాన్యాలను కొల్లగొట్టినది. అంతేకాదు మన జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రములోని మూడవవంతు భాగాన్ని దురాక్రమణ గావించి తన సైనిక బలాలను నిలిపినది. ఇది అంతర్జాతీయ నేరము; ప్రపంచములోని యే న్యాయనీతి యీ దురాక్రమణను బలపరచదు. నాడు మనము పాకిస్తాన్ దురాక్రమణను ఖాళీచేయించి శాంతిని పరిపోషించుమని భద్రతాసమితికి వెళ్ళినాము. అంతేకాని కాశ్మీర్ రాష్ట్రములో పాకిస్తాన్ వాటాను నిర్ణయించుమని కాదు. భద్రతాసమితి పదునాలుగు సంవత్సరాల క్రిందటే పాకిస్తాన్ దురాక్రమణను ఖండించినది. కానినేటికిని పాకిస్తాన్ తనదురాక్రమణను ఖాళీ చేయలేదు. పాకిస్తానుచే యీ పనిని చేయించుటకు భద్రతాసమితి గట్టి చర్యను గైకొనవలసి యున్నది ఇది వాస్తవ పరిస్థితి. ఇదే భారత దేశపువాదన. మనదేశపు వాదనను శ్రీకృష్ణమీనన్ సమర్థవంతముగా భద్రతాసమితి ముందు పెట్టినారు నూరవసారి కాశ్మీర్ సమస్య అనేదానిని గురించి చర్చించుటకు సమావేశమైన భద్రతాసమితిలో భారతదేశానికే నైతిక విజయము లభించినది. ఇకముందుగూడా అవశ్యముగ భారతదేశము అనుసరించుచున్న విధానానికే జయము కలుగగలదు.

కమ్యూనిస్టు చైనా ప్రవేశముతో పాకిస్తాన్ దురాక్రమణ సమస్య క్లిష్టముగా పరిణమించే సూచనలు లేకపోలేదు. పాకిస్తాను దురాక్రమణ గావించిన కాశ్మీర్ ప్రాంతాన్ని దొంగలు దొంగలు కలిసి ఊళ్ళు పంచుకొన్నట్లు పాకిస్తాను, చైనాలు పంచుకోవడానికి ప్రయత్నాలు జరుగుచున్నవి. కమ్యూనిస్టు చైనాతో పాకిస్తాను సంప్రదింపులు ప్రారంభించినది. శ్రీకృష్ణ మీనన్ ఉద్ఘాటించినట్లు మనదేశ భూభాగాన్ని వ్యాపారంలో వస్తువుగా పంపిణీ చేసుకొనుటకు పాకిస్తానుకుగాని, కమ్యూనిస్టు చైనాకుగాని హక్కులేదు. ఈ రెండుదేశాలు యీవిషయమున చేసుకొనే యెట్టి ఒప్పందము గాని అంతర్జాతీయ సూత్రాల ప్రకారము మనదేశాన్ని బంధించజాలదు. మనదేశము దృష్టిలో వీటికి యేమాత్రము విలువయుండదు. శ్రీమీనన్ యీ విషయాన్ని భద్రతా సమితిలో స్పష్టముగా వివరించియున్నారు.

.....

భారత సార్వభౌమాధికారంపట్ల చైనా జోక్యం

పరిస్థితుల అవకాశాన్ని వినియోగించుకోదలిచే పాకిస్థాన్‌తో సరిహద్దు చర్చల్ని గూర్చి శ్రీ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, మే 7

పాకిస్తాన్, చైనా ప్రభుత్వాలు కలిసి తమ సరిహద్దుల స్థిరీకరణకు పూనుకోదలుస్తూ ప్రకటనలు చేయడం కాశ్మీర్ పై భారత ప్రభుత్వ సార్వభౌమాధికారంపట్ల ఉభయులూ జోక్యం కలిగించుకోడమే కాగలదని నేడు లోకసభలో ప్రధాని శ్రీ నెహ్రూ ప్రకటించారు.

మునుపెన్నడూ తమ సరిహద్దులు నిర్ణయింపబడి ఉండలేదనీ, యిప్పుడు సరిహద్దుల నిర్ణయానికి పూనుకోనున్నామని పాకిస్తాన్-చైనాలు ప్రకటించడం ప్రస్తుత పరిస్థితిని అవకాశం చూసుకొని అవకాశం వినియోగించుకోవాలన్న తత్వాన్ని ప్రదర్శించడముగా తోస్తున్నదని కూడా శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రభుత్వ దృష్టిని ఆకర్షిస్తూ శ్రీ హోంబారువా (ఏ ఎస్ పి) తెచ్చిన ఒక ప్రతిపాదనకు జవాబిస్తూ శ్రీ నెహ్రూ సరిహద్దుల విషయమై పాకిస్తాన్-చైనాలు చేసుకొనే ఏ ఒప్పందాన్నీ భారత ప్రభుత్వం గుర్తించదని యిదివరకు అనేకపర్యాయాలు రెండు దేశాలకూ తెలియజేసి ఉన్నామని అన్నారు.

ప్రతిసారి శ్రీ నెహ్రూ పాకిస్తానుకు వెళ్ళినప్పుడు చైనాతో సరిహద్దు విషయము, పాకిస్తాన్ ఆక్రమముగా ఆక్రమించుకున్న కాశ్మీర్ ప్రాంతం విషయము అయూబ్‌ఖాన్‌తో స్నేహపూర్వకముగా చర్చించి ఉన్నారు భారతదేశం తీసుకునే చర్యలకు అనుగుణముగా సరిహద్దుపట్ల పాకిస్తాన్ తీసుకొనే చర్యలు నిర్ణయం కావాలని శ్రీ నెహ్రూ అప్పుడు అయూబ్ ఖాన్‌కు తెలిపారు. పాకిస్తాన్ కన్న ఇండియాకు కొన్ని విషయాలు అధికముగా తెలుసు. ఆ విషయాల్ని పాకిస్తాన్ గమనించినట్లు ఆచర్యలలో కనిపించలేదని శ్రీ నెహ్రూ తెల్పారు. అయూబ్‌ఖాన్‌తో యీ వ్యవహారాలన్నీ తాను వివరించి ఉన్నప్పటికీ యిప్పుడు పాకిస్తాన్-చైనాలు సరిహద్దుల నిర్ణయానికంటూ పూనుకోడం కాశ్మీర్ పై భారతదేశానికిగల చట్టపరమైన హక్కుల పట్ల జోక్యం కలిగించుకోడమే అవుతుందని శ్రీ నెహ్రూ స్పష్టపరిచారు.

చైనా ప్రభుత్వం పాకిస్తాన్‌తో సరిహద్దు సంప్రదింపులకు ఒప్పుకున్నదంటే కాశ్మీర్ పై పాకిస్తాన్ దృక్పథాన్ని అమోదించినట్లేనా అని శ్రీ హోంబారువా ప్రశ్నించగా కాకపోవచ్చునని జవాబిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ కాశ్మీర్ సమస్యా పరిష్కారం విమ్మట ఒప్పందంమార్చుకొని సంధి పత్రం స్థిరీకరించు కొనేట్లు పాక్ ప్రకటనలో ఉన్న అంశం ప్రస్తావించారు.

ఇండియా చైనా అధికారుల చర్చలలో ఎప్పుడయినా పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్, సింకియాంగ్‌ల మధ్య సరిహద్దుల్ని గురించి ప్రస్తావన వచ్చినదా అన్న ప్రశ్నకాయన స్పష్టంగా చెప్పలేనని కొన్ని సిద్ధాంతాలాధారముగా సరిహద్దుచర్చలుజరుగుతాయనీ యీ ప్రత్యేకాంశం చర్చించ బడింది లేదనీ సమయం ఉండదని అన్నారు.

పాకిస్తాన్ దురాక్రమణక్రింద ఉన్న భారతభూభాగం కాశ్మీర్‌ను గురించిన సరిహద్దుల పాకిస్తాన్‌తో స్థిరపరచుకోదలచినట్లే చైనా భారత సార్వభౌమాధికారంపట్ల జోక్యం కలిగించుకుంటున్నదన్నమాట చైనాతో ఈ సరిహద్దు చర్చలకు పాకిస్తాన్ సిద్ధమవుతున్నదంటే పరిస్థితులన్ని అవకాశముగా వినియోగించుకోదలుస్తున్నదన్నమాట అని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

.....

ప్రభుత్వ మద్యనిషేధ వైఖరికి నిరసన

శ్రీ మండవల్లి మల్లికార్జునుడు సిరాహార దీక్ష

హైదరాబాదు మే 7

మండవల్లిలోని గాంధీ సేవాశ్రమానికి చెందిన శ్రీ మండవల్లి మల్లికార్జునుడు యీనెల 2వ తేదీ నుండి నిరాహార దీక్ష పూనినిశ్చయించారు

మద్యనిషేధంపట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానానికి నిరసన సూచకంగా తామిరీతిను పూనుకొంటున్నట్లు శ్రీ మల్లికార్జునుడు ఒక ప్రకటన చేశారు మండల్లి గ్రామంలో ప్రజానుడు వ్యసనాన్ని నిర్మూలించుటకై తాను నిరుడు యీలాంటిదీక్షనే సంకల్పించినట్లు ప్రకటనలో వివరించారాయన.

కాటికితరలై వెన్నులను వెంటనేర్పుతూ నిరాహారాన్ని నిషేధించవలసిందని రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీ మల్లికార్జునుడు విజ్ఞప్తి చేశారు.

.....

పశువ్యాధుల నివారణ పరిశోధనలు

బ్రిటన్‌లో భారతీయుని కృషి

లండన్, మే 7

కొన్ని రకాల విషక్రిములద్వారా పశువులకు వచ్చే వ్యాధుల నివారణకూ, నిరోధానికి ఉపయోగపడే మందును (వాక్సిన్) కనిపెట్టే పరిశోధనలు శ్రీ ఎన్ ఎస్ దత్ బ్రిటన్‌లో ఇప్పుడు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ముక్తేశ్వర్ ఇండియన్ వెటర్నరీ ఇన్‌స్టిట్యూట్‌లో పరిశోధన ఉద్యోగి డాక్టరు దత్ నఫీల్డ్ ధర్మసంస్థ సహాయంతో బ్రిటన్‌లో పరిశోధనలు చేస్తున్నారు

కృత్రిమంగా పశువులకు వ్యాధులను కలిగించి, వాటినుంచి తీసే వాక్సిన్‌తో ఆసియా రాజ్యాలలో పశువుల వ్యాధులను ఇంతవరకూ నిరోధించుతున్నారు. మూడు రకాల వాక్సిన్‌లు మాత్రమే బాడుకలో ఉన్నవి. ఆసియా రాజ్యాల్లో పశువుల నోటిజ్, కాళ్ళకూ వచ్చే వ్యాధులను ఈ వాక్సిన్‌లతో నిరోధించలేకపోతున్నారు. భారత దేశంలో పశువులకు వచ్చే వ్యాధులను వాటి నిరోధక పద్ధతులను గురించి శ్రీ దత్ పరిశోధనలు చేస్తున్నారు.

గద్వాల పోస్టాఫీసు దుస్థితి

(మా వి)

గద్వాల, మే 7

స్థానిక పోస్టాఫీసులో గద్వాల ప్రజలకు ఒక పోస్టుకార్డుకు కనీసం మూడుగంటలైనా టికీ ముందు నిలువనిది తప్పదం లేదు. నగరంలో జనసంఖ్య నానాటికి మితిమీరుతుండడం, పోస్టాఫీసులో సిబ్బంది మాత్రం యథాపూర్వకంగానే వుండడంతో పోస్టు కార్డులు బిళ్ళలకు భగీరథ తపస్సు చేయాల్సివస్తోంది. దీని వలన దామంగా నగరంలోని చిల్లర అంగళ్ళ వాళ్ళు కవిమన్ మీద కార్డులూ, కవర్లూ బజార్లో అమ్ముకొని లాభాలు గడిస్తున్నారు

ఇక్కడి పోస్టాఫీసులో మధ్యాహ్నం 1-45 గంటలకు హైదరాబాదుకూ 4.45 గంటలకు మిగతా అన్ని ప్రాంతాలకూ పోస్టు రవాణా చేస్తారు. ఈ మొత్తం పనికి సంస్థానము హయాంలో లాగానే పోస్టుబట్వాడాకు ఇద్దరే పోస్టుమ్యానులున్నారు. వీరు పురయం పోస్టాఫీసులో టపాలు మోసుకొని బయలుదేరడానికే 10 గంటలు దాటుతుంది. అది రాత్రి టపా మాత్రమే మధ్యాహ్నం వచ్చేటపాలు ప్రజల కందేవరకు దాదాపు చీకటి పడుతుంది. అవును అత్యవసరంగా జవాబులు వ్రాసుకోవాలి వచ్చినా 4.45 గంటలకే పోస్టుబట్టివేయడంతో ఉన్నవారు టెలిగ్రాంలూ, ట్రంక్ కాల్‌లతో పనులు సరిపెట్టుకుంటున్నారు.

న్యూయార్క్‌నుండి శ్రీమీనన్ ఢిల్లీ ఆగమనం

కాశ్మీర్ విషయం స్పష్టపరిచి వచ్చానని వివరణ

న్యూఢిల్లీ, మే 7

భద్రతా సంఘంలో కాశ్మీర్ సమస్యపై చర్చకు హాజరై భారత రక్షణ మంత్రి శ్రీ వి కె కృష్ణమీనన్ నిన్న సాయంత్రం విమానములో ఢిల్లీ చేరగానే విలేకరులు "ఏమైంది ఏమైంది" అని ప్రశ్నించగా "స్పష్టీకరణ జరిగింది" అని ఆయన జవాబిచ్చారు.

కాశ్మీర్ సమస్యపై భిన్నవాదాల వారు దేశాలవారు తమ అభిప్రాయాల్ని చెల్లజేసుకోడానికి ఈ భద్రతా సంఘ సమావేశం వీలు కల్పించిందనీ అంతకన్న ఇంకేమి జరుగుతుందనుకుంటారు అని శ్రీ మీనన్ అన్నారు

శ్రీమీనన్ విమానమునుండి క్రిందకు దిగిరాగానే విలేకరులాయనను చుట్టుముట్టారు "కాశ్మీర్ మీద నేను సుదీర్ఘంగా ఉపన్యసించాను. అదిరాలదూ?" అని శ్రీ మీనన్ వారిని చూడగానే అన్నారు. తన దేశంలో ప్రధానమైన కార్యక్రమాలను తాను చూసుకోవలసి ఉన్నందున తానెక్కువకాలము న్యూయార్క్‌లో ఉండలేనని శ్రీ మీనన్ తానువివరించిన ప్రసంగపాఠమును ప్రస్తావించి ఒక విలేకరి ఏమిటా కార్యక్రమాలని అడిగాడు "నేనుపార్లమెంటు సభ్యుడను పైపెచ్చు కేంద్ర మంత్రిని చాలా కార్యక్రమాలుంటాయి" అని శ్రీ మీనన్ చెప్పారు

కేంద్ర ఇంధనమంత్రి శ్రీ కె.డి మాలవీయ రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ శ్రీ పి వయొలెట్ అల్వా సైనిక నౌకా వైమానిక శాఖాధిపతులు శ్రీ మీనన్‌కు పాలం విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు.

— ...

తారాపూర్ అణు విద్యుత్కేంద్రం

విదేశీ శాస్త్రజ్ఞులకు శిక్షణ సౌకర్యం

న్యూఢిల్లీ, మే 7

పశ్చిమతీరంలోని తారాపూర్ వద్ద ఏర్పాటుచేయబడే ప్రథమ అణు విద్యుత్కేంద్రంలో భారతప్రభుత్వం అగ్రగణ్యులయిన విదేశీ శాస్త్రజ్ఞులకు శిక్షణనిచ్చే సౌకర్యం ఉంటుందని నేడు లోకసభలో ప్రధాని శ్రీ నెహ్రూ తెలిపారు. ముఖ్యముగా ఐదుగు దేశాల నుండి వచ్చే శాస్త్రజ్ఞులకు యీ కేంద్రంలో శిక్షణకు ప్రాధాన్యం ఇవ్వబడుతుందట.

నాలుగో పంచవర్ష ప్రణాళిక మొదటి ఏడాదిలోనే తారాపూర్ అణు విద్యుత్కేంద్రం యేర్పాటు కాగలదు-

— ...

శ్రీ మొక్కపాటి కృష్ణమూర్తి మృతి

విజయవాడ మే 7

ప్రముఖ చిత్రకారులు శ్రీ మొక్కపాటి కృష్ణమూర్తి నిన్న ఉదయము ఏలూరు జనరల్ ఆస్పత్రిలో మృతి చెందారు. వారికి భార్య ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు కలరు- శ్రీ కృష్ణమూర్తి గత నెలరోజులుగా జలోదర వ్యాధితో అస్వస్థులైవున్నారు- తనపోషణకై ఆయనవయసు 56 సంవత్సరాలు-

తానుగెల్వ ఆశలేదని చౌధరి హరిరాం

ఢిల్లీలోను వివిధరాష్ట్రాల రాజధానుల్లోను రాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్

న్యూఢిల్లీ, మే 7

న్యూఢిల్లీలోను వివిధ రాష్ట్రాల రాజధానుల్లోను ఈనేల ఉదయం రాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్ ప్రారంభమైంది. పార్లమెంటు ఉభయసభల నుండి రాష్ట్రాల శాసన సభల నుండి మొత్తం 8821 మంది ఎన్నికైన ప్రతినిధులు రాష్ట్రపతిని ఎన్నుకుంటున్నారు. ఎన్నికల ఫలితాలు మే 11న ప్రకటిస్తారు. నూతన రాష్ట్రపతి మే 18 న ప్రమాణ స్వీకారం చేస్తారు.

భారత రిపబ్లిక్‌లో యిది మూడో సారి రాష్ట్రపతి ఎన్నిక. డా॥ రాధాకృష్ణ చౌధరి హరిరాం, యువరాజ ప్రసాద్ ప్రతిపక్షాలు పోటీచేస్తున్నారు చౌధరి హరిరాం గత రెండు సార్లు కూడా పోటీచేసి ఓడిపోయారు. నేడు కూడా ఆయన తాను గెలిచే ఆశ ఏ మాత్రంలేదుగాని ఇలా తాను పోటీచేస్తూనే ఉంటానని అన్నారు.

(రాష్ట్రపతి ఎన్నికతోపాటు ఉపరాష్ట్రపతి ఎన్నిక కూడా నేడే సాగుతున్నది పార్లమెంటు సభ్యులు 720 మంది ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటారు ఈ సాయంత్రానికి ఎన్నిక పూర్తయి రాత్రికే ఫలితం వెల్లడి అవుతుంది)

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు నేడు జరుగుతున్న ఎన్నికలు సింగిల్ ట్రాన్స్ ఫరబుల్ ఓటు ప్రకారము సాగుతున్నాయి. రహస్య ఓటింగ్ పద్ధతి అమలు పరచబడుతున్నది. ఢిల్లీ రాజధాని ఎంపిలు ఎవరైనా ఎన్నికల కమిషన్ అనుమతితో ఏ రాష్ట్ర రాజధానిలోనైనా ఓటు వేయవచ్చు.

మధ్యాహ్న సమయానికే 870 మంది ఎంపిలు తమ ఓట్లు వేశారు.

లోకసభలో ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన వెంటనే ప్రధాని నెహ్రూ వెళ్ళి తన ఓట్లు వేసివచ్చారు

పోలింగ్ పూర్తి

రాష్ట్రపతి ఉపరాష్ట్రపతుల ఎన్నికకు నేడు జరిగిన పోలింగ్ సాయంత్రం 4 గంటలకు ముగిసింది. ఓటు చేయదగిన మొత్తం 734 మంది ఎంపిలకు 691 మంది ఓట్లు వేశారు మరో 29 మంది రాష్ట్రాల రాజధానుల్లోనే తమ ఓట్లు వేయడానికి అనుమతి పొందారు ఉపరాష్ట్రపతి ఎన్నికకై ఓటుహక్కుగల మొత్తం 783 మంది ఎంపిలలో 595 మంది ఓట్లువేశారు.

.....

శ్రీ జయప్రకాశ్ టాంగనీకా ప్రయాణం

నైరోబి, మే 7

టాంగనీకాకు ప్రయాణమై వెళుతూ భారత నిర్వాసిత నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ ఇక్కడ ఆగారు. పాన్ ఆఫ్రికన్ నాయకుల ఆత్మీయ సహకారాహ్వానంపై తాను వెళుతున్నానని ఉత్తర రొడీషియా సరిహద్దులలో జరిగే పరిశీలనలో తాను ప్రధాన పాత్రధారుడనని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

శ్రీ జయప్రకాశ్ కొన్నాళ్లు టాంగనీకాలో ఉండి ఆ దేశ ప్రముఖుల స్వాతంత్ర్య నాయకులతో చర్చలు జరుపగలరు .....

హౌరాలో లాఠీఛార్జి

పోలీసులతో జూట్ మిల్లు కార్మికుల ఘర్షణ: 22గురు అరెస్టు

కలకత్తా, మే 7

హౌరాలోని ఒక జూట్ మిల్లు కార్మికులకు పోలీసులకు నిన్న జరిగిన ఘర్షణలో 18గురు పోలీసులతో సహా 26గురు వ్యక్తులు గాయపడ్డారు పోలీసులపై రాళ్ళు రువ్వడం ప్రారంభించిన కార్మికులను చెదరగొట్టడానికి లాఠీఛార్జి బాష్పవాయు ప్రయోగాలు కూడా జరిగాయి.

22మంది అరెస్టు చేయబడ్డారు.

— ...

3500 మంది టీచర్ల ఉద్యోగాలు

కొనసాగిస్తూ విద్యాశాఖ ఉత్తర్వు

హైదరాబాదు, మే 7

రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. ఎన్. గుప్త 3500 మంది ఉపాధ్యాయుల ఉద్యోగాల కాలపరిమితిని గురించి ఉత్తర్వులు జారీ చేశారు. ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యాపథకము అమలులోకి వచ్చినతర్వాత ఈ పంతుళ్ళ ఉద్యోగాల పరిస్థితి అస్పష్టంగా రూపొందిందని వీరికి గత 3 నెలలుగా జీతాలు ముట్టటం లేదని తెలుస్తున్నది-

అఖిలభారత ప్రాథమిక ఉపాధ్యాయుల సమాఖ్య రాష్ట్రీయశాఖ యీ ఉపాధ్యాయుల సమస్యను గురించి విద్యాశాఖతో సంప్రదింపులు జరిపిన అనంతరం వీరి ఉద్యోగాలు 1961-62 వరకు పొడిగించబడటానికి వీలేర్పడింది.

షికాగో యూనివర్శిటీలో 'కురల్' మీద ఉపన్యాసం

శివాజీ గణేశన్ ఆశ్చర్యం

కైరన్ (చెన్నై), మే 7

అమెరికాలో పర్యటిస్తున్న శ్రీ శివాజీగణేశన్ ఇక్కడ తన స్నేహితునికి అతిథిగా అయిదురోజులు ఉన్నారు. అమెరికాలో ఒక తమిళ అధ్యాపకుని "కురల్" ఉపన్యాసం వినగల్గటం తనకెంతో ఆశ్చర్యం కలిగించినదని ఆయన అన్నారు.

గతవారం షికాగో విశ్వవిద్యాలయంలో దక్షిణాసియా చదువుల సంఘం వారితో తాను గడపిన విషయం వివరిస్తూ "తిరువళ్లువర్ రచించిన "కురల్" విషయమై అమెరికాలో ప్రొఫెసర్ టి. మీనాక్షి సుందరం ఉపన్యసించారు.

తన గౌరవార్థం షికాగో యూనివర్శిటీ ప్రొఫెసర్లు ఇచ్చిన విందులో శ్రీ గణేశన్ మాట్లాడుతూ, అమెరికా సందర్శించే అవకాశం దొరకటం గౌరవంగా భావిస్తున్నానని విజ్ఞావంతులయిన ప్రొఫెసర్లను కలుసుకోవటం తమకు అమితానందం కలిగించినదని అన్నారు. "కురల్"లోని విశేషాంశ ఈనాటివారు బాగా అర్థం చేసుకొనేందుకు షికాగో యూనివర్శిటీ ఆగ్రంథాన్ని అధునిక ఇంగ్లీష్‌లో ప్రచురింపగలదని తానుఆశిస్తున్నామన్నారు

అమెరికా ద్వితీయ మహానగరం షికాగోలో శ్రీ శివాజీ గణేశన్ 4 రోజులు గడిపారు. అక్కడి ప్రఖ్యాత షికాగో ఆర్ట్ ఇన్‌స్టిట్యూట్ లో విందు హాజరయారు. డిగ్లీ ఆడిటోరియంలో జేన్‌కాల్ శిల్ప చూచారు. షికాగో రమణీయ దృశ్యాలను తిలకించటంతోపాటు అక్కడి షికాగో యూనివర్శిటీలో విద్య నభ్యసిస్తున్న భారతీయ విద్యార్థులను కలుసుకొన్నారు.

భారతీయులలో చాలమంది పేదరికం కోసం సినిమాలు చూస్తారని, తీరా రీతులు చూచేటందుకు వెళ్ళరని అడుగుచేత అనరాదం, అనిపించిన విధంగా, జీవితం చూపించే అమెరికన్ చలనచిత్రాలుచూసి పెదతోవట్రొక్కరని, ఆయన చెప్పినమాటలను అక్కడి పత్రికలు ప్రకటించాయి.

— —

టి. బి. సీల్ నమూనా పోటీ ఫలితం

న్యూఢిల్లీ మే 7

అఖి

రేడియో వార్తలు

హైదరాబాదు-ఎ

405.4 మీ (740 కిలోసై)

మే 9 బుధవారం

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని 6-55 కార్యక్రమవివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే). 7-30 కర్ణాటక సంగీతము 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ్ కాఫీ, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము. 1.00 మహిళాసమాజము, 1-30 రంగారావు కాదంబరి: ఖయాల్ 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వరె 2-10 ఉ-వా, 2 20 హైదరాబాద్ బి వరె, 2-30 వాతావరణ సూచన. ప్రసారసమాప్తి.

సా॥ 6.00 స్థానిక వార్తలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కన్నడ లోతలకు, 7-00 తె-వా. 7-15 ఆదాన్ ప్రదాన్ సాహిత్యలోక శివన్ కా దర్పణు హై: కన్నడకా నైన్ సాహిత్య ఉదాహరణాత్మక ప్రసంగము (హిందీ). 7-30 లోతలు లోకిన పాటలు. 8-00 పొట్టుల్ కాని నాటిక, 8-30 ప్రసార విశేషము, 8-40 రవిశంకర్: సితార్, 9 00 అం-వా. 9-15 ఉ-వా. 9 30 ఢిల్లీ మండి రిలే, 9.45 మగమ్ సంగీత్, 10-00 రంగారావు కాదంబరి. ఖయాల్, 10-30 వాతావరణసూచన ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

మీ క్లయిములను నివారించుటకు

రైల్వేలకు సహాయపడండి

తప్పుడు లేక క్రమముగా లేని మార్కింగ్ వల్ల రైల్వేలకు సంబంధించినవి, మెయిరా లోరనట్టి సాధారణ వర్తకపు సరుకులు, యితర వస్తువులు గల ప్యాకేజీలు సాధారణంగా రైల్వే వారితో యుంటున్నవి. దీనిని నివారించి వ్యాపారరంగానికి, జాతికి కలుగు నష్టమును తగ్గించుటలో రైల్వేలకు మీ సహాయము అవసరము అందుకై యీ క్రింది విషయాలను పాటించాలి.

ప్యాకేజీలలో పంపిన వారి లేక సరుకుల వప్పగింత చేసుకొనిన వారి పేరు, చిరునామాతో కూడిన స్లిప్‌ను ఉంచాలి.

ప్యాకేజీలపై చేరవలసిన స్టేషన్ పూర్తి పేరును పెద్ద అక్షరాలలో క్రమంగా, స్పష్టంగా తెలియునట్లు వ్రాయాలి.

ప్యాకేజీలపై పాత గుర్తులేవైనా యుంటే తుడిచివేయాలి.

తేమనుండి వస్తువులు చెడిపోకుండుటకు చిన్నవస్తువుల బేళ్ళ లోపలి ప్యాకింగ్‌నకు ధృడమైన వాటర్ ప్రూఫ్ కవర్‌ను లేక "300" కనీస పరిమాణము గల అల్కధీన్ ఫిల్మ్‌ను వాడాలి.

వాణిజ్యానికి, జాతికి క్లయిములను, నివారించదగు నష్టాలను అరికట్టుటలో రైల్వేలకు సహాయపడండి.

సెంట్రల్ & వెస్టరన్ రైల్వేలు

కలకత్తా రేవుకు బ్రిటన్‌నుంచి యంత్రాలు

కలకత్తా, మే 7

మురికినీటివంటి వాటిని అవతలికి వంపించి శుభ్రంచేసే రెండు పవర్ పార్టులను తయారుచేసి పంపించవలసిన దిస్కాట్లాండ్‌లోని రెన్ ప్రూనంస్థను కలకత్తా రేవు కమిషనర్లు కోరారు. వీటి ఖరీదు సా 7,50 000 లు వ్యవసాయానికి భూమిని లాయక్‌గా చేయడానికి కూడా ఇవి పనికివస్తవి.

ఒక్కొక్కదాని పొడవు 220 అడుగులుంటుంది డీసెల్‌తో పనిచేస్తవి.

60 12 మీ (4990) కిలోసై

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వరె 7-45 ప్రసార సమాప్తి.

49 02మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎ వరె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12 30 హైదరాబాదు ఎవరె. 2-00 కర్ణాటక సంగీతము, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వరె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం. 7.30 హైదరాబాదు ఎ వరె 9-15 గోపాలకృష్ణ గోఖలే ప్రసంగము. 9 30 హైద్రాబాద్ ఎ వరె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుభోదయం 6 35 భక్తి రంజని, (హైదరాబాదునుండి రిలే). 6-55 ప్రసార విశేషాలు, 7-00 తె వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 హైదరాబాదు ఎవరె, 8.00 అం-వా, 8-15 హిం-వా. 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజము (హైదరాబాద్ నుండి రిలే), 1-30 జంధ్యాల సత్యనారాయణమూర్తి 1.50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6.00 స్థానిక వార్తలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 బొమ్మరిల్లు పాటలు: ము సుమారి వెంకట రమణమూర్తి పాడిన జానపద గేయాలు, 7-45 లలిత సంగీతం: వి-సీత. ఎ-సత్యవతి, ఎస్-వి- గోవిందాచారి. ల క్ష్మి. రత్నం. 8-00 నాటిక (హైదరాబాద్ నుండి రిలే), 8 30 ఆకాశవాణి వాద్యబృందము. 9.00అం-వా. 9-15 హైదరాబాద్ వరె, 9-30 ఢిల్లీనుండి రిలే. 9-50 జంధ్యాల సత్యనారాయణమూర్తి. 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

9 వ వారం

జెమినీ వారి:

ఘరానా

GEMINI'S GHARANA

A GREAT FAMILY DRAMA

దర్శకత్వం: ఎస్. ఎస్. వాసన్. సంగీతం: రవి.

కా రాజేంద్రకుమార్, ఆపాపరేళ్.

జమ్‌ఖండ్ - హైద్రాబాద్.

రోజు కి ఆటలు. 3-00, 6-15, 9-30

పైదియా - ఔరంగాబాద్
న్యూ మదన్ - గుల్బర్గా
శాంతా - నాందేడ్
రిగల్ - లాతూర్
అశోక్ - నిజామాబాద్

—మహేశ్వరి కంపెని విడుదల.

Screen.

6 వ సంయుక్త వారం:

బి. ఎ. ఎస్. ప్రొడక్షన్స్:

భీష్మ

(తెలుగు)

అశోక్ - హైద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.

మనోహర్ - సికింద్రాబాద్ **మార్కండేయ** - వరంగల్
ఆటలు: 6-00 మరియు 9-30 —పూర్ణా పిక్చర్స్ రిలీజ్.

'మనప్రాజెక్టులకు ఆటంకాలు తొలగిస్తే చాలు'

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరత తీర్చడానికి కేంద్రం చేయదగిన సహాయమిదేనని డా॥ చెన్నారెడ్డి

(మా. వి)

హైదరాబాదు, మే 7

తెలంగాణాలో గ్రామీణ విద్యుదీకరణ పథకాలకయి అదనముగా 15 కోట్లు కేటాయించాలని మేము పు అనేక కమిటీలలో కోరుతూ వచ్చాం. ఆంధ్రలో విద్యుచ్ఛక్తి శాఖ వారు విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడే ప్రమాదాన్ని అనుకోనేలేదు. చివర కిప్పుడు యీ ఆదనపు కేటాయింపు కాదుకదా రాష్ట్రానికి భారీ విద్యుత్పరికరాల కర్మాగారం, సింధట్ మందుల కర్మాగారం వంటి కొన్ని పరిశ్రమలు పాగించబడిన సమయములోనే విద్యుచ్ఛక్తి కొరతకు గురవుతున్నాం. ఈ పరిస్థితిలో ఎలక్ట్రికల్ ఇంజనీర్ల బాధ్యత చాలా గురుతరమైంది. హక్కులతోనేకాదు, సౌకర్యాలతోనేకాదు దృష్టి కేంద్రీకరించడముతో పాటు ఇంజనీర్లు ఉన్నత స్థాయి కృషి నిచూపించాలి" అని రాష్ట్ర ప్లాంగు మంత్రి డా॥ ఎం-చెన్నారెడ్డి నిన్న సాయంత్రము రాష్ట్ర ఎలక్ట్రికల్ ఇంజనీర్ల సంఘ వార్షికోత్సవములో ప్రసంగిస్తూ అన్నారు.

విదేశాలలో నిష్ణాంది సంఘాలు హక్కులు, సౌకర్యాలూ సాధించుకుంటూ పనియినా పోరాటాలవల్ల పనివాడిమూలముగా పరిశ్రమకు నష్టము వాటిల్లితే పరిశ్రమల కవి నష్టపరిహారమిచ్చే పనిస్థాయిని నిజాయితీని చూపిస్తాయని డా॥ చెన్నారెడ్డి ప్రస్తావించారు.

రాష్ట్రములో విద్యుచ్ఛక్తి కొరతను ప్రస్తావించి డా చెన్నారెడ్డి రెండో ప్రణాళిక డాక్టర్లను ఎంతగా మనము అధిగమించినప్పటికీ ఎప్పటికప్పుడు ప్రపంచబ్యాంకు సాయమీద, ఎగువ సీలేరుకయి ఒరిస్సా ప్రభుత్వముమీద, కేంద్రముమీద నమ్మకముంచుకోడం వల్లనే యీ పరిస్థితి ఎదురయిందన్నారు. కేంద్రము విద్యుత్తు కొరతను తీర్చడానికి కృషి చేస్తున్నదని కేంద్రమంత్రి పార్లమెంటులో చెప్పి ఉన్నారు. ఎగువసీలేరు, నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులకు ఆటంకాలు తొలగించడమే కేంద్రం చేయదగిన సాయం అని డా॥ చెన్నారెడ్డి పేర్కొన్నారు.

నిష్ణాంది ఇబ్బందులు పోవాలంటే ప్రాంతీయ భేదాలతో రెండేసి సంఘాల్ని ఉద్యోగులు నడుపుకోకుండా రాష్ట్రానికంతకూ ఒకే సంఘము ఏర్పరచుకొని ఒకే సీనియార్టీ జాబితాలు తయారు చేయించుకొని పని చేయడము మంచిదనీ ఇంజనీర్లసంఘం ఆ దారి ప్రోత్సహిస్తున్నందుకు సంతోషమనీ మంత్రి అన్నారు. నిష్ణాంది ఇబ్బందుల్ని తాను ఆయా మంత్రులకు తెలియజేసి వీలున్నంత సాయం చేయగలనన్నారు.

రాష్ట్ర ఎలక్ట్రికల్ ఇంజనీర్ల సంఘ అధ్యక్షుడు శ్రీ టి-వి- కృష్ణారావు మంత్రికి స్వాగతము చెబుతూ ఇంజనీర్ల పథకాల్ని అకౌంటింగ్ శాఖ వారు అమలుపరచడానికి అభ్యంతరాలు చూపుతుంటాని. రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి శాఖలో 90 శాతము నిష్ణాంది శాశ్వాశ్వత స్థాయిమీదనే నిర్వహించబడుతున్నదనీ జూనియర్ ఇంజనీర్ల ప్రమోషన్ల వ్యవహారము నాలుగేళ్ళుగా ప్రభుత్వంతనలో ఉందనీ వేతనాలపునఃపరిశీలన సాగాలనీకోరి అభ్యర్థనలు కావించారు. ఇంజనీర్లకు తగు ప్రోత్సాహము ఉండడము లేదన్నారు.

రాష్ట్ర ఎలక్ట్రికల్ ఇంజనీర్ల సంఘానికి నూతన కార్యవర్గము ఎన్నుకోబడింది. ఈ దిగువ వారు ఎన్నికయ్యారు:

శ్రీ టి-వి- కృష్ణారావు అధ్యక్షుడు ఎ-ఎస్- గణపతిరాం ఉపాధ్యక్షుడు, శ్రీఎం-వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి. శ్రీ వి- రామారావు సంయుక్త కార్యదర్శి. శ్రీ వి- రామకృష్ణారావు కోశాధికారి. శ్రీయుతులు జి- సూర్యనారాయణ. కె-సీతారామారావు ఆర్-రామకృష్ణమూర్తి, వి. రామకోటేశ్వరరావు కార్యవర్గసభ్యులు-

సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ తిమ్మయ్య అధ్యక్షతన ఇంజనీర్ల సామర్థ్యము హెచ్చింపును గురించిన సోష్ఠి కూడా జరిగింది. శ్రీయుతులు ఆర్. నాగేశ్వరరావు. వి-వి-రెడ్డి. వి-వి-ఎస్- రామచంద్రరావు కె-రామకృష్ణరావు పేర్లు చదివారు.

అసిస్టెంటు ఇంజనీర్ శ్రీ అనంతరామారావు వయొలిన్ వాదనం. శ్రీ వి-రామకోటయ్య శిష్యురాండ్రి కూచిపూడి నృత్యము, విముక్తుడు నాటక ప్రదర్శనలతో ఇంజనీర్ల సంఘ వార్షికోత్సవము ముగిసింది.

ఖమ్మం డి.సి.సి. ఆర్థిక సంపత్తి

సమితి సరిషత్ అధ్యక్షులు, ఎం. ఎల్. ఏలు నెలకు రు. 10 ఇవ్వాలని తీర్మానం

(స్వ. వి)

ఖమ్మం, మే 7

ఖమ్మం జిల్లా కాంగ్రెసు కార్యవర్గం యీనెల 1వ తేదీన జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో శ్రీ కీలం సిద్దారెడ్డి అధ్యక్షతన సమావేశమైంది. జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా సమావేశాన్ని ప్రారంభిస్తూ జనరల్ ఎన్నికలు మొత్తంమీద జిల్లాలో కాంగ్రెసు అర్గనైజేషన్‌కు ఒక నూతన అనుభవాన్ని కలిగించినవన్నారు

జిల్లాలోని వివిధ నియోజక వర్గాలలో ఎన్నికల సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని సంగ్రహ పద్ధతిలో శ్రీ తె కొండలరావు వివరిస్తూ కాంగ్రెసు భవిష్యత్ పురోభివృద్ధికి సూచనలు చేశారు ఎన్నికలలో తమ తమ అనుభవాలను గురించి శ్రీయుతులు యస్. నారాయణరెడ్డి పెండ్యాల సత్యనారాయణరావు దాసరి వెంకట్రాములు, పానుగంటి పిచ్చయ్య వీరవెల్లి నరసింహారావు, కాజా నాగభూషణం, ఆంజనేయశాస్త్రి కత్తుల శాంతయ్య. ఆర్. భువన సుందరరెడ్డి ప్రసంగించారు.

అనంతరం దిగువ తీర్మానాలు చేయబడినవి:

(1) జిల్లా కాంగ్రెసు ఆర్థిక నిర్వహణ నిమిత్తం జిల్లాలోని కాంగ్రెసు సమితుల అధ్యక్షులు, జిల్లా పరిషత్ అధ్యక్షులు, శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు తమ వేతనాలలో 10 శాతాన్ని జిల్లా కాంగ్రెసుకు ఇవ్వాలి; (2) జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేసిన కాంగ్రెసువాదులను విచారించి తగుచర్య గైకొనుటకు కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించడానికి కృషిచేసిన అందరు కాంగ్రెసు ఓటరులకు అభివందనములు తెలుపుతూ తీర్మానించబడింది.

శ్రీ మోటూరి కృతజ్ఞతలతో సమావేశం ముగిసింది.

ఖమ్మం జిల్లా కాంగ్రెసు సర్వసభ్య సమావేశం కూడా జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కీలం సిద్దారెడ్డి అధ్యక్షతన జరిగింది.

జిల్లాలో కాంగ్రెసు అర్గనైజేషన్ భవిష్యత్కార్యక్రమం విషయం 1962 కాంగ్రెసు సభ్యత్వం విషయమై చర్చించబడినది. ఈ సందర్భంగా జిల్లాలోని ఆయా నియోజకవర్గాలలో ఇటీవల జరిగిన జనరల్ ఎన్నికల విషయం సమీక్షిస్తూ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ తె వెంగళరావు మొత్తంమీద ఈ ఎన్నికల్లో అనేక కారణాలవల్ల కాంగ్రెసుకు అంత చెప్పుకోదగ్గ విజయం రాకపోవడం విచారకరమన్నారు.

గత జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులకు వ్యతిరేకంగాప్రత్యక్షంగామా, పరోక్షంగా నూ పనిచేసిన కాంగ్రెసువాదులపై సమగ్ర విచారణ జరిపి. తగు రిపోర్టును అందజేయుటకు ఈ కార్యక్రమమును పరిశీలించి రిపోర్టు పంపుటకు శ్రీయుతులు తోటకూర వెంకటప్పయ్య తె కొండలరావు. పెండ్యాల సత్యనారాయణ రావుగార్లతో ఒక సబ్ కమిటిని వేయనైనది.

—...

శ్రీ రాఘవేంద్రస్వామివారి శిలా బృందావన ఉత్సవం

హైదరాబాదు, మే 7

లింగంపల్లిబాగులోని శ్రీ రామచేంద్రస్వామి వారి క్షేత్రాలయములో నిన్న ఉదయం శ్రీ రాఘవేంద్రస్వామి వారి శిలా బృందావన ఉత్సవం వైభవంగా జరిగింది.

శ్రీ భండార్ కేరిమఠ్‌కు చెందిన శ్రీ విశ్వేశ తీర్థస్వాములవారు యీ క్రతువును నిర్వహించారు. శ్రీ పెజవర్ మఠం స్వాములవారు చిత్రపూర్ మఠం స్వాములవారు శ్రీ రాఘవేంద్రస్వామివారి వందలాది భక్తులు ఈ ఉత్సవానికి హాజరైనారు. ఉత్సవ సందర్భంలో హోమము, క్షీరాభిషేకము, పూజ జరుపబడినవి సాయంత్రము జరిగిన సభలో యీ యతిత్రయం ఆధ్యాత్మిక ధర్మాలను గురించి ఉపన్యసించారు అనంతరం హరికథా కాలక్షేపం జరిగింది.

అర్గుల్, నారాయణపేట, మునిపల్లె గ్రామాల ప్రగతి

పన్నుల వసూళ్ళు, స్వయంకృషితో గ్రామస్థులచే రోడ్లనిర్మాణం

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

నిజామాబాదు, మే 7

నిజామాబాద్ జిల్లాలో ఉన్న ఆరు మూరు పంచాయతీ సమితికి చెందిన అర్గుల్ గ్రామము జిల్లాలో ఉత్తమ పంచాయత్‌గా ఎన్నుకోబడిన సంగతి పాఠకులకు విదితమే.

ఈ గ్రామములో పంచాయతీచే విధించబడిన ఇండ్లపన్నులు బకాయలు లేకుండా కట్టినారు.

గ్రామం మధ్య రహదార్లు ముళికాలువలను కూడా స్వయంకృషితో గ్రామస్థులు నిర్మించుకున్నారు. ఈ పంచాయత్ ఆధ్వర్యములో నున్న నారాయణపేట గ్రామమునకు అర్గుల నుంచి ఒకమైలు రోడ్డు వేసుకున్నారు. మామిడిపల్లి గ్రామం కూడ అర్గుల్ గ్రామ పంచాయత్‌లో ఉన్నది. ఈ గ్రామములోని మధ్య రహదార్లను కూడ స్వయం కృషితో నిర్మించుకొన్నారు. అర్గుల్ గ్రామములో ఉన్న పాఠశాల బాలురకు మధ్యాహ్న భోజనవసతి ఏర్పాటు చేసుకున్నారు మహిళామండలి గ్రామాభివృద్ధికి తగు విధముగా కృషిచేసినది. ప్రతు స్వలపా పరికారము గ్రామ రైతులు 70 శాతమువరకు వరి సాగు చేశారు. రైతులు సహకారసంఘమును స్థాపించుకొని వ్యవసాయాభివృద్ధికి కావలసిన సదుపాయములను సమకూర్చుకున్నారు. పారిశ్రామిక సహకార క్షేత్రములో వ్యవసాయ పనిముట్లు సేసిన పద్ధతిలో తయారు చేస్తున్నారు గ్రామములో విద్యుచ్ఛక్తితో 61 వీధి దీపాలు, 40 మోటారుపంపులున్నాయి నారాయణపేటలో కోళ్ళ పెంపకపు కేంద్రం చాలా అభివృద్ధి చెందింది. మంచినీటిపథకాలు మిత్తం బావి నిర్మించుకొని నల్లాల స్కీము సత్వరలో అమలుపెట్టబోతున్నారు. వ్యవసాయశాఖవారు మేలురకం ఆబోతులను కూడ సప్లయి చేసినట్లు తెలిసినది. ఈ జిల్లాలోఉన్న మునిపల్లి గ్రామంలో కూడ యించుమించు అర్గుల్ గ్రామం మాదిరిగా అభివృద్ధి చెందినది. కాని ఇండ్లపన్ను 75 శాతమే వసూలు చేయబడినదని తెలిసిది. గతనెల పంచాయత్ రాజ్ కమిషనర్ శ్రీ అనంతరామన్ అర్గుల్, మునుపల్లి గ్రామాలు సందర్శించి సంతృప్తి పరికటించారని తెలిసింది.

ప్రతి పంచాయత్‌కమిటీలు ఆదర్శ గ్రామాలు కావలయునని శ్రీ అనంతరామన్ కోరినట్లు తెలిసింది అర్గుల్ పంచాయత్‌కమిటీకి ఉత్తమ పంచాయతుగా ఎన్నికయిన సందర్భమున 5 వేల బహుమతి లభించగలదు. మునుపల్లి గ్రామానికి వేయి రూపాయలు లభించగలవు. అర్గుల్ పంచాయత్ కమిటీ అధ్యక్షులుగా శ్రీ గంగారెడ్డి మునుపల్లి పంచాయతీ అధ్యక్షులుగా యువకులయిన శ్రీ అన్నారావు కృషిచేస్తున్నారు.

కరెంటు సప్లయి దుస్థితి

ఆర్మూరు తాలూకాలో నున్న ముప్కాల్ ప్రాంతంలో రోజుకు ఏడెనిమిది సార్లు కరెంటు ఆగిపోతున్నది గతనెల 28వ తేదీ ముప్కాల్ గ్రామములోఉన్న సినిమాహాలు వారు కరెంటు ఫేలు అగుటవలన డబ్బు వాపసు యివ్వవలసివచ్చినట్లు తెలిసినది. మళ్ళీ రెండవ రోజు కూడా కరెంటు ఆగిపోవుట వలన థియేటర్‌లో అల్లరి జరిగి ఫర్నిచర్‌కు కూడ నష్టం కలిగిందట. ప్రభుత్వం ఉన్నతాధికారులు తగుచర్య తీసుకొనవలయునని ప్రజలు అభ్యర్థిస్తున్నారు

నిజామాబాద్ జిల్లా పరిషత్ సమావేశం

ఈనెల 8 వ తేదీ జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశమునకు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ చౌటపల్లి హనుమంతరెడ్డి అధ్యక్షతన హాజరైనారు కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులు ప్రమాణ స్వీకారము చేశారు వ్యవసాయశాఖ వారినుంచి లభించు అప్పులు తొందరగా లభించుటలేదని సమితి అధ్యక్షులు చెప్పారు. రూరల్ బ్యాంక్‌లు స్థాపించుటకు తీర్మానించారు

వర్నూరు స్వీకారోత్సవమునకు శ్రీయుతులు శ్రీనివాసరెడ్డి (జాన్కంపాడ), వెంకటరామారెడ్డి (కామారెడ్డి) కె.వి రెడ్డి (బోధన్) రాజారాం (బాలుకొండ), వాగ్ వాధ్ తమ్మెవారు (మదుమారు), లు హాజరయినారు. శ్రీ హరివారాయణ (నిజామాబాద్), శ్రీ రంగారెడ్డి (ఆర్మూరు) మంత్రితి శ్రీమతి సదాలక్ష్మి (ఎల్లారెడ్డి) లు హాజరుకానందున రెండవ సమావేశములో ప్రమాణ స్వీకారం దేయవలయునని తీర్మానించబడింది జిల్లా పరిషత్తు స్థాయీ సంఘాలకు దిగువవారు ఏకగ్రీవముగా ఎన్నికయినారు. మొదటి స్థాయీ సంఘానికి డా॥ కె.వి. రెడ్డి, నాగ్‌వాధ్ తమ్మెవారు, శ్రీ కె.వి. గంగాధర్. రెండవ స్థాయీసంఘానికి శ్రీ జి. రాజారాం మూడవ స్థాయీసంఘానికి శ్రీ శ్రీనివాసరెడ్డి. బదవ స్థాయీ సంఘానికి శ్రీ వెంకటరాంరెడ్డి, నాలుగవస్థాయీ సంఘానికి శ్రీ నాగ్‌నాథ్ తమ్మెవారు.

దోమకొండకు బస్సులు

కామారెడ్డి తాలూకాలో ఉన్న దోమకొండకు బస్సులు సరియగు సమయానికి రానందున ప్రయాణీకులకు ఇబ్బందులు అరుగుతున్నాయి. రద్దీ కూడా యెక్కువ అయినది కావున ఆర్ టి సి వారు మరిరెండు బస్సులు నడిపించవలయునని దోమకొండ వాన్ క్లాక్ ప్రతినిధి శ్రీ గోపాల్ రావు తెలియజేస్తున్నారు.



అపూర్వ ఆరోగ్యానికి ఆనందమైన చమత్కారము

స్వస్తిక్ మెడిసినల్ కేస్టరాయిలు

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్ హైదరాబాద్

జిల్లా పరిషత్ కార్యాలయం, వరంగల్

ఆర్. సి. నెం. B 1/1279/62 తేది. 1-5-1962

ప్రకటన

ముల్కీ సర్టిఫికెట్లు కలిగిన తెలంగాణ జిల్లా అభ్యర్థులనుండి పంచాయత్ సమితులు మరియు జిల్లా పరిషత్‌లలో దిగువ నుదాహరించిన పదవులలో నియమించుటకు 26-5-1962 వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. యోగ్యతలుగల అభ్యర్థులు, వీలువలేనప్పుడు తమ స్వంత ఖర్చులపై వరంగల్ జిల్లా పరిషత్ కార్యాలయములో జిల్లా సెలక్షన్ కమిటీముందు హాజరుకావలసి యుండును.

క్రమ సంఖ్య	పదవి పేరు	వేతనపు స్కేలు	కావలసిన అభ్యర్థుల అంచనాసంఖ్య	1-7-62కు వయస్సు కనీ....గరిష్ఠ	కోరబడిన విద్యా యోగ్యతలు
1	2	3	4	5	6
1.	విలేజ్ లెవెల్ వర్కర్లు	50-3-92-4-120	38	18—30	యూనివర్సిటీ కోర్సు ప్రవేశమునకు అర్హతగలిగి హైస్ ఎస్. సి లేక సమానమైన పరీక్ష ప్యాసయి వుండవలెను (2) ఎస్. ఎస్. ఎల్. సి లేక హైస్ ఎస్. సి. తప్పియున్న వన్యప్రాంత అభ్యర్థులుకూడా దరఖాస్తులు పంపవచ్చును.
2.	గ్రామ సేవికలు (మహిళలు మాత్రమే)	..	24	18—35	యూనివర్సిటీ కోర్సు ప్రవేశమునకు అర్హతగలిగి హైస్ ఎస్. సి. లేక సమానమైన పరీక్ష ప్యాసయిన వారై యోగ్యతలుగల అభ్యర్థినులు లభించని యెడల కనీస ఫారం ప్యాసయి గుర్తింపబడిన సంస్థలో శిక్షణ పొందిన అభ్యర్థినుల దరఖాస్తులు పరిశీలించబడును.
3.	టైపిస్టులు	..	9	18—30	యూనివర్సిటీ కోర్సు ప్రవేశమునకు అర్హతగలిగి హైస్ ఎస్. సి. లేక సమాన పరీక్ష ప్యాసయి మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే ఇవ్వబడిన టైప్ రైటింగ్ డిప్లొమా పొందియుండవలెను.
4.	టైపో - టైపిస్టు	..	1	18—30	.. .. మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే యివ్వబడిన షార్టు హ్యాండ్ డిప్లొమా పొందియుండవలెను.
5.	గ్రామీణ ఆస్పత్రులలో మెటర్నిటీ అసిస్టెంట్లు	సంవత్సరమునకు రు.480/-నిర్ణయించబడినది	5	..	ప్రభుత్వముచే గుర్తించబడిన మంత్రసానుల శిక్షణ పొందియున్నవారు దరఖాస్తులు పంపవచ్చును.
6.	జీప్ డ్రైవర్లు	41-2-65	8	..	1939 మోటార్ వెహికల్ చట్టం (సెంట్రల్ చట్టం 4 ఆఫ్ 1939) ప్రకారం కాంపిటెంట్ అథారిటీచే యివ్వబడిన మోటార్ వెహికల్ నడుపు ప్రస్తుతపు లైసెన్సు కలిగియుండి వాహనము నడుపుటలో కనీసము 3 సంవత్సరముల అనుభవం పొందియుండవలెను.

మొదటి రెండు వర్గముల పదవులకు ఎన్నుకొనే అభ్యర్థులు పంపబడినప్పుడు నిర్ణీతమైన శిక్షణ పొందుటకు వెళ్ళవలసి యుండును. అట్టివారు శిక్షణ కాలంలో నెలకు రు. 65/- స్టయిఫండ్ పొందుదురు. దరఖాస్తులు తెల్లకాగితము మీద అభ్యర్థి/ అభ్యర్థినుల స్వదస్తూరితో దిగువ నుదాహరించిన వివరములు కలిగియుండవలెను.

పదవికి దరఖాస్తులు.....

(1) దరఖాస్తుదారుని పూర్తి పేరు (పెద్దక్షరములలో)

(2) తండ్రి పేరు (3) ప్రస్తుతము అడ్రసు (4 భాయమైన అడను (5) పుట్టిన తేది, ప్రదేశం (6) విద్యా యోగ్యతలు (7) గడచిన 5 సంవత్సరములలో ఒకసంవత్సరంకంటె ఎక్కువకాలం నివాసంగలిగియున్నట్టి అభ్యర్థి యొక్క అడ్రసు (8) నిర్వహించియున్న మొదట పూర్వపు ఉద్యోగపు వివరములు (9) రుసుము చెల్లించియున్న మొదట అట్టివారు (తహసిల్ దార్-లేక జిల్లా సాంఘిక సంక్షేమాధికారిచే, కులమునకు సంబంధించిన ఒరిజనల్ సర్టిఫికెట్ పొంది, దరఖాస్తువెంట జతపరుచవలెను. వాపసు చేయండము) (10) అభ్యర్థి సంతకం.

దరఖాస్తులు కవరులోవుంచి పైన.....పదవులకు దరఖాస్తు అని పేర్కొని దిగువ అడ్రసుకు పంపించవలెను. గెజిటెడ్ ఆఫీసర్‌చే ఆమోదించబడిన మార్కుల మెమొరాండంతో సెర్టిఫికేట్ మాత్రమే జతపరుచవలెను. రుసుము రు. 5/- (ఐదు రూపాయలు మాత్రమే) వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ ట్రెజరీలోగాని లేక స్టేట్ బ్యాంకులోగాని దిగువ నుదాహరించిన పద్దుక్రింద వరంగల్ జిల్లా పరిషత్ పేర చెల్లించవలెను.

"ఎస్. II డిపాజిట్లు మరియు అడ్వాన్సులు (వడ్డీలేనట్టి డిపాజిట్లు) (8) ఇతర డిపాజిట్ అకౌంట్లు స్థానికఫండ్స్‌యొక్క డిపాజిట్లు. డిస్ట్రిక్టు ఫండ్స్ (I) (B) "జిల్లా పరిషత్ ఫండ్స్" వివరములు: డిస్ట్రిక్టు సెలక్షన్ కమిటీకి దరఖాస్తు పదవి.....

ఇతర జిల్లాల అభ్యర్థులు రుసుము పైకమును, మనియార్డర్ ద్వారా లేక ప్రాసు చేయనట్టి ఇండియన్ పోస్టల్ ఆర్డర్ ద్వారా కార్యదర్శి జిల్లా పరిషత్, వరంగల్‌కు తెల్లించవలెను. చలాన్, మనియార్డర్ రసీదు లేక ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌ను దరఖాస్తువెంట జతపరుచవలెను. నిమ్నజాతులు, కొండ తరగతులు, వెనుకబడ్డ వర్గముల అభ్యర్థులు రుసుము తెల్లించనవసరములేదు.

ఇన్‌ఛార్జి/ కార్యదర్శి
జిల్లా పరిషత్, వరంగల్.

నేటి రాత్రి

ఇ పైన పాటలు

1) బూటో మేరే బహార్ కే, నహీ తో హై చార్ దిన్ ప్యార్ కే... (రాక్-ఎన్-రోల్)

2) మోహబ్ యే పుకారే మస్తి మే లే చల్ మత్ వాలే దిల్ కా కారవా.

ఫిలిమ్ ఫోన్ చెన్ సమర్పించు

బర్మా రోడ్

తా: అశోక్‌కుమార్, షేక్ ముఖ్తార్ కుమ్‌కుమ్ మోతీసాగర్ విజయచౌదరి

దర్శకత్వం: తారాహరీష్

సంగీతం: చిత్రగుప్త సంభాషణలు: మజూరు

ప్యాలేస్-హైదరాబాదు

నేడు 3 ఆటలు: 3.30, 6.30, 9.30

అలంకార్-సికింద్రాబాద్

నేడు 2 ఆటలు: 6.30 9.30

—మ్యూజికల్ ఫిలిమ్స్ విడుదల

'ఏ'క్లాసు నగరంగా హైదరాబాద్ గుర్తింపు

సెంట్రల్ రైల్వే మజ్దూర్ సంఘ అభ్యర్థన

సికింద్రాబాదు, మే 7

ఇక్కడజరిగిన సెంట్రల్ రైల్వే మజ్దూర్ సంఘ కేంద్రకార్యవర్గ, సర్వసభ్య వార్షిక సమావేశాలు మహాసభ మొన్న పాయంత్రం ముగిశాయి కేంద్ర కార్యవర్గ సమావేశానికి 230 మంది సర్వసభ్య సమావేశానికి సెంట్రల్ రైల్వేలోని వివిధ డివిజన్లనుంచి 50 మంది ప్రతినిధులు హాజరైనారు. మూడురోజులపాటు శ్రీ ఎస్ యం. కుల్లా అధ్యక్షతన జరిగిన ఈ వార్షిక సమావేశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈనెల 4వ ప్రారంభించారు. దేశవ్యాప్తమైన మ్మెలో పాల్గొన్న కారణాన ఉపాధి కోల్పోయిన సెంట్రల్ రైల్వే సిబ్బందికి తిరిగి ఉద్యోగాలు కల్పించవలసిందని అభ్యర్థిస్తూ యీ సమావేశాల్లో తీర్మానం చేయబడినది హైదరాబాదు నగరాన్ని ఏ తరగతి నగరంగా గుర్తించవలసిందని కేంద్ర ప్రభుత్వాధికారులను కోరుతూ మరో తీర్మానం చేయబడినది.

మజ్దూర్ సంఘ మాతన కార్యవర్గానికి జరిగిన యెన్నికలలో సంఘ అధ్యక్షులుగా శ్రీ కుల్లా తిరిగి యెన్నికైనారు-శ్రీ ఎస్. ఎస్. లఖారి కార్యదర్శిగాను శ్రీ అత్. కైవర్కింగ్ ప్రెసిడెంట్‌గాను యెన్నికైనారు.

జూన్‌లో మార్క్-డిగాల్ చర్చలు

ప్యారిస్, మే 7

బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్, ఫ్రెంచి అధ్యక్షుడు డిగాల్‌తో ఫ్రాన్స్‌లో జూన్ 2, 3 తేదీలందు సమావేశమవుతారు.



మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ భవనానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఈ నెల 4వ తేదీన శంకుస్థాపన చేశారు. అదేరోజు వీరు ఏ ఎస్సెస్సెస్ జ్ఞాపకార్థ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.

దేశంలో 65 శాతం గ్రామస్థులకు పంచాయత్ రాజ్యపథకం వర్తింపు

ఈసంవత్సరాంతానికి మొత్తం 12 రాష్ట్రాలలో అధికార వికేంద్రీకరణ వ్యాప్తి

న్యూఢిల్లీ, మే 7

పంచాయత్‌రాజ్ పథకము ప్రస్తుతము 8 రాష్ట్రాలలో అమలులోఉన్నది. దానిద్వారా 65 శాతము గ్రామస్థులకు యీ పథకము వలన లాభాలు చేకూరుతున్నాయి. ఈ సంవత్సరాంతానికి మరో నాలుగు రాష్ట్రాలలో పంచాయతీ రాజ్యపథకము అమలులో పెట్టబడుతుంది.

భారత దేశానికి చెందిన గ్రామాలలో 88శాతమువరకు ఇప్పుడు సమాజాభివృద్ధి కార్యక్రమము అమలు జరుపబడుచున్నది. కేంద్ర ప్రభుత్వం అనుమతితో పంచాయతీరాజ్ దేశములో నెలకొల్పి దానిని నిర్వహించుటకు చర్యలు తీసుకోబడెను. ఇదే గత సంవత్సరపు ప్రత్యేకత- గ్రామీణులు పంచాయతీరాజ్ నిర్వహణపట్ల అత్యంతాసక్తి వరులై ఉన్నారని నివేదికలో తెలుపబడినది

కొన్ని రాష్ట్రాలలో గ్రామపంచాయతీలకు జరిగిన ఎన్నికలను గురించి ప్రజలలో వాటి ప్రభావాన్ని గురించి నివేదికలో ప్రస్తావించబడినది. పంచాయతీరాజ్ విధానము అమలువల్ల గ్రామాలలో నవ నాయకత్వ మేర్పడడానికి వీలేర్పడిందని గ్రామసభలను పంచాయత్ లు సంస్థల స్థాయిలో యేర్పాటు చేసుకొనుటకు నిర్వహించుటకు యెదురవుతున్న సమస్యలు ముందు సంవత్సరములో పరిష్కరించగలవన్న అభిప్రాయము దానిలో వ్యక్తము చేయబడినది.

సమాజాభివృద్ధి కార్యక్రమము 1952లో ప్రప్రథమముగా ప్రవేశపెట్టబడ్డ సమాజాభివృద్ధి కార్యక్రమం 1963 అక్టోబర్ నాటికి దేశవ్యాప్తముగా విస్తృతము చేయబడుతుంది పంచాయతీరాజ్‌కు సంబంధించిన సంస్థలు స్థానిక పరిస్థితుల అనుకూలతను బట్టి ప్రణాళికల పథకాలను అమలు పరుస్తున్నాయి. నవీన వ్యవసాయ పద్ధతులద్వారా ఉత్పత్తి పెంపుచేయుటను గురించి నివేదికలో యిలా పేర్కొనబడినది ఘుమారు 202లక్షల మణుగుల రసాయన యెరువులు సరఫరా చేయబడినవి ఒక్కొక్క బ్లాక్‌కు సగటున 1996 లో 5445. 1960-61లో 6783 మగుణుగులు రసాయన యెరువు పంపిణీ అయినది. నవీన వ్యవసాయ పరికరాలు బాగా వ్యాప్తిలోకి వచ్చాయనడానికి గత ఆర్థిక సంవత్సరములో వీటిసంఖ్య 3 82,600 ఈ నిమిత్త జరుగు కాలములోబాటికి 868 00 పరికరాలను రైతులు తమ వ్యవసాయ పనుల కుపయోగించుటం జరిగింది.

ఒక మిలియన్‌కుపైగా వ్యవసాయ ప్రయోగాలు నిర్వహించబడినవి.

మత్స్య పరిశ్రమలు

మత్స్యపరిశ్రమలను అభివృద్ధి చేయుటకై వీటి ఆదుమాయి పాకుపంచాయతీలకు సంక్రమింపచేసినందువల్ల చేలు ఉండే చెరువులు సమాజ ఆస్తులుగా రూపొందాయి.

ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, రాజస్థాన్, పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో యీ పరిశ్రమ సాధించిన ప్రగతి సంతృప్తికరము ఉన్నది.

గ్రామీణ పారిశ్రామిక రంగం

గ్రామీణ పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించుటకై లఘుపారిశ్రామికవాడలు వివిధ వృత్తుల శిక్షణ కేంద్రాలు, పారిశ్రామిక సహకారసంఘాలు నెలకొల్పుటకు ప్రత్యేక చర్యలు తీసుకోబడ్డాయి గ్రామీణలఘుపరిశ్రమలకు మిత్తము కేటాయించిన నిధులలో 75 శాతము గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాలకు వినియోగించబడుతుంది-

మహిళల కార్యక్రమం

మహిళా సమితులు మండలుల సంఖ్య పెరిగిన కారణాన మహిళల కార్యక్రమము సాధించిన ప్రగతి సంతృప్తికరముగా ఉన్నదని అంచనా చేయబడినది. 1956-61లో మహిళా సమితులు మండలుల సంఖ్య 1881 ఉంటే 1960-61లో వీటిసంఖ్య 16487 కు పెరిగింది ఈసంస్థల సభ్యత్వసంఖ్య కూడ 24000 నుంచి 2688000 పెరిగింది ఈ కాలములోనే బాల్వాడీలు సర్వరీల సంఖ్య 6 80 నుంచి 77.7కు వృద్ధి అయింది ఈ సంస్థలో ఉండే పిల్ల సంఖ్య 187500నుంచి 1.6.800 కు పెరిగింది.

యువజన కార్యకర్తలకు నాయకులకు శిక్షణనిచ్చే సమగ్ర శిక్షణ కార్యక్రమము అమలు జరుపబడిందని నివేదికలో వివరించబడినది.

ఘుమారు 7 లక్షల 5 వేల మంది పనోజనులను అక్షరాస్యులను చేయటము జరిగింది. 1959-60 నాటికి పనోజన విద్యాకేంద్రాల సంఖ్య 86.39 ఉంటే 1960 6 నాటికి యిది 48294కు వృద్ధి అయ్యాయి. ఇదే కాలములో యువజన రైతులబృందాలలోని సభ్యత్వ సంఖ్య 1969-60 లో 8 86 900 ఉంటే 1960-61 నాటికి ఇది 8 95700కు పెరిగింది.

మూడు అంశాలుగల ప్రజారోగ్య కార్యక్రమము పంచాయతీల ద్వారా అమలు పర్చబడుచున్నది. గ్రామాలలో పాఠశాలలవిద్యార్థుల ఆరోగ్యం గమనించుట, వారికి భోజన వసతులు కల్పించుట ప్రమాతి కేంద్రాలు, శిశు ఆరోగ్య పరిరక్షణ కుటుంబ నియంత్రణ పథకము అమలు జరుపుట ప్రస్తుత పారిశుద్ధ్య పర్పాట్లు చేయుట మొదలైనవి యీ కార్యక్రమములో చేరి ఉన్నాయి. 85 వేల మంచి నీటి నూతులు త్రవ్వబడ్డాయి. మరో 4 వేలు మంచి నీటినూతులు బాగుచేయబడ్డాయని నివేదికలోవివరించబడినది

వనితామండలి వార్షికోత్సవం

మంత్రిణి సదాలక్ష్మి ప్రారంభోత్సవం

(మా విలేఖరి)

సంగారెడ్డి, మే 7

సంగారెడ్డి వనితామండలి ద్వితీయ వార్షికోత్సవం తారీఖు 4 వ తేదీవరుసగా పాఠశాలావరణలో జరిగింది. మండల అధ్యక్షురాలు శ్రీమతి కాంతారెడ్డి వార్షిక నివేదిక సమర్పించారు. ప్రార్థనానంతరం మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి ప్రసంగిస్తూ, సృష్టిలో స్త్రీ పురుషులు సమానమనీ సాంఘిక అసమానత్వం మనం ఏర్పరచుకున్న వ్యవస్థఅనీ, అదితొలగించటానికి స్త్రీలు ఎక్కువ కృషి చెయ్యాలనీ అన్నారు స్త్రీలు చైతన్యం పొందనిచోట అభివృద్ధి ఉండటం అసాధ్యం అన్నారు. స్త్రీలు అన్ని రంగాల్లో పురుషులతో సమానులనీ వారి సోదాహరణంగా వివరిస్తూ స్త్రీలు యింకా పురోభివృద్ధి చెందాలని సభతో యిచ్చారు.

మాస్కో దాటి దూరం వెళ్లేట్లయితే అనుమతి

విదేశీ రాయబారులు 5 రోజులు ముందుగా అధికారులకు తెలుపాలట

న్యూఢిల్లీ, మే 7

రష్యాలో ఏప్రదేశానికి వెళ్ళదానికైనా భారత రాయబారికి ఎట్టి ఇబ్బందీలేదని నేడు లోక సభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ వెల్లడించారు.

విదేశాల ప్రతినిధులు రష్యాలో సంచరించడాన్ని గురించి రష్యాప్రభుత్వం అమలు జరిపే నిబంధనలు రష్యాయే సోషలిస్టు దేశాలుగా పేర్కొనే దేశాల వారికికూడా వర్తిస్తవా? అని శ్రీ హెచ్. వి కామత్ ప్రశ్నించారు.

రాయబారుల పర్యటనపై రష్యా ప్రభుత్వం జారీచేసిన నిబంధనలు సాధారణ నిబంధనలు. ఆ నిబంధనలు సోషలిస్టు దేశాలకు కూడా వర్తిస్తాయో లేదో గట్టిగా చెప్పాలని. రష్యాలో భారత రాయబారులు మాత్రం ఎక్కడికి పోదలచినా ముందుగా అధికారులకు తెలిపిన తర్వాత ఎట్టి ఇబ్బంది ఉండడంలేదు అని శ్రీ నెహ్రూ వివరించారు.

అతకు మునుపు ఒక ప్రశ్నకు డిప్యూటీ మంత్రిణి శ్రీమతి లక్ష్మీ మీనన్ జవాబిస్తూ రష్యాలోని రాయబారులెవరైనా-భారత రాయబారి కూడా - మాస్కో నుండి 40 కి.మీ.లో మీటర్ల దూరం దాటిపోదలిస్తే 48 గంటలు ముందుగా అధికారులకు తెలుపాల్సి ఉంటుందని అన్నారు. ఇటువంటి నిబంధనలేమీ ఇండియాలోని విదేశీ రాయబారులకు - రష్యా రాయబారికి కూడా-లేవని ఆమె తెలిపారు. మన రాయబారిని చాలా గౌరవంగా చూస్తున్నారు కాబట్టి ఫిర్యాదు చేయాల్సిన అవసరమేమీ లేదని కూడా ఆమె మరో ప్రశ్నకు జవాబిస్తూ అన్నారు.

"డాకెట్" ఆంగ్ల పక్షపత్రిక

విజయవాడ, మే 7

త్వరలో "డాకెట్" అనే పేరుతో కొత్త ఆంగ్ల పక్షపత్రిక విజయవాడ నుంచి వెలువడనున్నది. శ్రీ ఆర్.ఎస్. నారాయణ యీ పత్రికకు సంపాదకులు, ఆయన యిటీవల మచిలీపట్నంలోని అడివిలో జిల్లా మేజిస్ట్రేట్ వద్ద పత్రిక సంపాదకులుగానూ ప్రచురణకర్తగానూ డిక్లరేషన్ దాఖలు చేశారు.

---

18 యేండ్ల విద్యార్థి ఆత్మహత్య

తాడేపల్లిగూడెం, మే 7

ఎం. మోహన్ అనే 18 యేండ్ల వయసుగల విద్యార్థి భీమవరం సమీపములో పడుతున్న రైలుక్రింద పడి మృతి చెందాడని తెలుస్తున్నది. తూపిల్లవాడు ఆత్మహత్యకు పాల్పడ్డాడని పంచాయతీదార్లు నిర్ణయించారు.

ఇతోధికంగా హిందీ వాడకం

వివిధ కార్యాలయాలకు కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ, మే 7

అన్ని మంత్రిత్వ శాఖలు, వివిధ కార్యాలయాలూ హిందీని ఇతోధికముగా వాడవలసిందిగా కోరబడినవని రాజ్యసభలో హోం శాఖ మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ తెలిపారు. హిందీ ఫారాలు, హిందీ నోటింగ్, హిందీలోనే జవాబులు వ్రాయడము జరగాలని మాచించారట- అయితే ఆందరికీ అర్థమయ్యే సామాన్య హిందీభాషనే వాడాలని కోరబడిందట కూడా-

ఇంగ్లీషుమ యూరియన్ అసోసియేట్ భాషగా చట్టబద్ధము చేస్తారా అన్న ప్రశ్న కాయన ప్రధాని చెప్పిన దదేనని అందుకు తగు చర్య గైకొనబడుతుందని అన్నారు.

భారత కార్గోనౌకలో అగ్నిప్రమాదం

సూయజ్ కాలువ సమీపాన

కైరో, మే 7

నిన్న సూయజ్‌లో ఇండియన్ స్టీంషిప్ కంపెనీకి సంబంధించిన "ఇండియన్ షిప్పర్" అను భారత కార్గో నౌకకు నిప్పంటుకొని కొంత భాగం చెడిపోయింది. ఈ నౌక ఎర్రసముద్రం నుండి సూయజ్ కాలువవైపు పోతుండగా యీ ప్రమాదం సంభవించింది.

మంటలు మూడు గంటల తర్వాత ఆర్పబడ్డాయి. నష్టం అంచనా తెలియరాలేదు-

అధ్యక్ష ప్రసంగంలో రాష్ట్ర సంక్షేమ శాఖాధ్యక్షురాలు శ్రీమతి శ్యామలాదేవి స్త్రీల వివిధ కార్యకలాపాల్ని సమీక్షించి, వనితా మండలి వారు కార్యక్రమాల్ని చేపట్టటానికి తాము సహాయంచేస్తామన్నారు.

తరువాత హైదరాబాదు ఆలిండియా రేడియో వనితా కార్యక్రమాల నిర్వాహకురాలు శ్రీమతి కామేశ్వరమ్మ బహుమతుల్ని పంచిపెట్టారు.

మండలి కార్యదర్శిని శ్రీమతి రూపావతి సస్నేహ సౌజన్యవాదాలతో సభా కార్యక్రమం ముగిసింది.

అనంతరం వనితామండలి స్త్రీలు, బాలబాలికలచే సాంస్కృతిక నృత్యనిక ప్రదర్శనలు జరుపబడినవి. అందులకుమారి మీరాబాయి పార్వతీనృత్యం కుమారి తారారాణి పాట ప్రేక్షకుల మన్ననలందినవి.

కార్యక్రమాలనంతరం ముఖ్య అతిథులకు వనితా మండలి అధ్యక్షురాలు విందు యిచ్చారు.

బొంబాయిలో రస్క్-గాల్‌బ్రేత్ చర్చలు

బొంబాయి, మే 7

అమెరికా స్టేట్ శాఖ కార్యదర్శి డీన్ రస్క్, ఇండియాలోని అమెరికా రాయబారి ప్రొ॥ గాల్‌బ్రేత్‌లు నేడు ఇండియాకు అమెరికా సహాయ కల్పనను గురించిన అవకాశాలపై చర్చలు జరిపారు.

డీన్ రస్క్ కాబోయే దీనికి వెళ్తూ కొద్దిసేపు కాంకార్డ్ విమానాశ్రయంలో ఆగాడు. ఆయనను కలుసుకొనేందుకై గాల్‌బ్రేత్ ఇక్కడికి వచ్చాడు. ఢిల్లీ వాషింగ్టన్‌ల మధ్య సమాచారం అందజేసుకోవాలంటే కేబుల్స్ ద్వారా గాని లేదా వ్యక్తిగతంగా వెళ్ళి గాని అందజేసుకోవాల్సి వస్తున్నది. కాని అంతకన్న సమర్థవంతమయిన పద్ధతి ఉన్నదా అని ఇరువురూ చర్చించుకున్నట్లు కూడా గాల్‌బ్రేత్ విలేఖరులకు చెప్పాడు.

కెర్లిన్ సంప్రదింపుల వివరాలు కూడా కాస్త రస్క్‌కు మంచి తెలుసుకున్నట్లాతడన్నాడు.

చైనా ఇటీవలి పరిస్థితులు చర్చించారా అన్న ప్రశ్నకాయన ఏవిషయంలోనూ యిటీవలి పరిణామాలు చర్చింపబడలేదన్నాడు. ఇటీవల కాశ్మీరు, భూటాన్‌లకు పోయివచ్చిన పర్యటనల విశేషాలను కూడా రస్క్‌కు చెప్పానని కూడా గాల్‌బ్రేత్ చెప్పాడు

గాల్‌బ్రేత్‌తో చర్చల అనంతరం రస్క్ కాబోయే దీనికి తన ప్రయాణము కొనసాగించాడు.

కాంగోలో భారతదళాలు

ఎప్పుడు వాపసు పిలిపించబడేదీ సమితిపై ఆధారపడి ఉంటుందని శ్రీ మీనన్

న్యూఢిల్లీ, మే 7

కాంగోలో సమితి అధ్వర్యాన పని చేస్తున్న భారత పటాలాన్ని వాపసు పిలిపించేందుకు ఒక గడువును కాలేమీ చెప్పజాలనని రక్షణ మంత్రి శ్రీ కృష్ణ మీనన్ రాజ్యసభలో నేడు తెలిపారు. కాంగోలో భారత పటాలము పని అక్కడి పరిణామాలమీదే ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు. ప్రసుతము భద్రతామండలి తీర్మానాల ప్రకారము భారతపటాలాలు సమితి అధ్వర్యాన కాంగోలో పని చేస్తున్నాయి. కాబట్టి తిరిగి ఆసేనలపని పూర్తి కావడము ఎప్పుడో తేల్చాల్సినది కూడా భద్రతా సంఘమేనని శ్రీ మీనన్ అన్నారు.

కాంగోలోని భారతదళాలు నాటా యాతనలు ఇబ్బందులు పడుతున్నాయటకదా అన్న ప్రశ్నకు సమరంలో ఉన్న దళాలేవైనా సాధారణముగా ఇబ్బందులకు పాల్పడేవేనన్నారు.

భారత దళాలు తగు ప్రశంసలు పొందుతున్నాయని శ్రీ మీనన్ చెప్పారు.

రాక పోకలు

ఆరోగ్యవైద్య శాఖామంత్రి శ్రీ వై శివరామప్రసాద్ మే 8వ తేదీ ఉదయము 8 గంటలకు కరీంనగర్‌కు బైలుదేరి వెళ్ళి రాత్రి 9.30 గంటలకు హైదరాబాదుకు తిరిగి వస్తారు.

ఆర్థిక పక్షపాతికలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ ఉస్మాన్‌గంజ్ అండ్ కమిషన్ ఏజంటు ఫోన్ నెం. 4412

హైదరాబాద్, మే 7

(క్వింటల్ ధరలు)

	(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)
పాలకుర్లు బియ్యం	55-00 58-50
గుజ్జలు	59-00 61-00
నెం. 19 నెంబర్లు	52.00 59.00
దొడ్డు బియ్యం	49 50 54-00
గర్కలు	55-00 56.00
జానకరాంలు	57-00 59-00
బంగారు తీగెలు	79-00 81-00
గొట్టెబియ్యం	45-00 48-00
34 నెంబర్లు	65-60 67.00
ఎస్.టి.కె. బియ్యం	64-00 66.00
కొత్తసాంబర్లు	68-00 74-00
పాతసాంబర్లు	78-00 94 00
కుసుమ బియ్యం	56-00 58-00
పచ్చళ్ళొన్నలు	86-00 88-00
చట్టిళ్ళొన్నలు	87-00 89-00
తెల్లళ్ళొన్నలు	48-00 46.00
పసుపు	150.00 152-00
కందులు పెద్దవి	46-00 48-00
కందులు చిన్నవి	41-00 44.65
మినుములు	68-00 73-00
పెసగలు	42-00 44 50
పెసలు	48-00 52.00
ఉలవలు	27-50 30-00
తెల్లం	34-00 45-00
మిరపకాయలు	124.00 228-00
చింతపండు	62-00 9 -00
వుల్లిగడ్డ	8-00 13-00
యెల్లిగడ్డ	72-00 80-00
తెల్లనువ్వులు	115.00 130-00
అముదాలు	62-00 62- 0
దనియాలు	60-00 72-00
కుసుమలు	50-00 52.00
ఇలాతివల్కు పెద్దది	102-00 105-00
ఇలాతివల్కు సం॥ 13	78-00- 85-00
బన్సి గోధుమలు	58-00 64.00
కర్‌బతి గోధుమలు	56 (0 63-00
పత్తిగింజలు	32-50 37-00
కందివవ్వు పెద్దది	68-00 64.00
కందివవ్వు చిన్నది.	56.00 58-00
పెసగవవ్వు	54.00 56-00
మినవవ్వు	98-00 100-00
పెసరవవ్వు	72-00 74-00
వల్కునూనె 10 కిలో	19-19 19.25
తల్లిపింజ	37-50 43-00

రాష్ట్ర యాత్రిక సమాచార కేంద్రం

హైదరాబాద్, మే 7

ఆదివారాలాదుకూడా యాత్రిక సమాచారాన్ని గూర్చి చాలామంది ప్రజలు అడుగుతున్నందువల్ల హైదరాబాదులోని రాష్ట్ర యాత్రిక సమాచార కేంద్రంలో 1962 మే 6వ తేదీ నుంచి ఉ॥ 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలవరకు యాత్రిక సమాచారాన్ని అందజేయాలని నిర్ణయించబడింది. కనుక సమాచారశాఖలోని 5.68 లేదా 5216 టెలిఫోను నెంబర్ల నుంచి కావలసిన యాత్రిక సమాచారాన్ని అడిగితెలుసుకోవచ్చు.

10-5-62 నుండి గొప్ప విడుదల

తా: ఎన్. టి. రామారావు, దేవిక, ఎస్. వి. రంగారావు, కన్నాంబ, బాలకృష్ణ, పద్మనాభం.

సాగర్ మినర్వా లక్ష్మి

హైదరాబాద్ సికింద్రాబాద్ వరంగల్

ఆటలు: 2-30, 6-00, 9-30.

సుందర్ - ఖమ్మం మెట్. మోహన్ - నిజామాబాద్.

రాజశ్రీ పిక్చర్స్ విడుదల.

త్వరలో విడుదల

జి. కె. ప్రొడక్షన్స్

పవిత్ర ప్రేమ

(తెలుగు)

తా: సావిత్రి, బి. సరోజాదేవి, సాహుకార్, జానకి.

దర్శకత్వం: ఎ. భీమ్‌సింగ్ పాటలు: మాటలు: అనిసెట్టి స్టుడియో: ఎ. వి. ఎమ్

కర్నాటక్ ఫిలిమ్స్ లిమిటెడ్ సికింద్రాబాద్ వారి ద్వారా విడుదల.

(Bahar)

మహత్తరమైన 4 వ సంయుక్త వారం!

నాకు వెళ్ళి కాలేదు. అయినా అవసరమై ఒక అబద్ధం చెప్పాను. అదేనా పీకకు చుట్టుకుంది అదేమిటో—

మంచి మనసులు లో చూడండి.

బాబూ మూవీస్ వారి:

మంచి మనసులు

(తెలుగు)

నిర్మాత: సి. సుందరం దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు

తా: నాగేశ్వరరావు, సావిత్రి, యస్. వి రంగారావు, జానకి, వాసంతి, రమణారెడ్డి, సూర్యకాంతం, గుమ్మడి, నాగభూషణం.

కమల్ రాజేశ్వర్ శ్రీనివాస్

హైదరాబాద్ సికింద్రాబాద్ వరంగల్

ఆటలు: 2-30 6-00, 9-30. ఆటలు: 6-00, 9-30

తదుపరిమార్పు: అశోక్ - నిజామాబాదు

—శ్రీ ఫిలిమ్స్ విడుదల

Edited Printed and Published by N Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd Golkonda Printing Press Hyderabad A. P.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్‌ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

టెండర్ నోటీసు

దిగువనుదాహరించిన పనులకు సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్, ముషీరాబాద్, హైదరాబాద్ వారి కార్యాలయమునకు 81-5-63 సా॥ 3-0 గం॥ వరకు అందునట్లు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు అదేరోజు సా॥ 3-30 గం॥ తెరువబడును.

క్రమ సంఖ్య	పని పేరు	డిపాజిట్ మొత్తం	టెండర్ ఫారం వెల	టెండర్ పెట్టవలసిన తేదీ	టెండర్ పెట్టవలసిన గడువు తేదీ
1	2.	3.	4.	5	6.	7.
1	హైదరాబాద్, ముషీరాబాద్‌లో (స్టోర్స్ బిల్డింగ్) ప్రస్తుతపు భవనమునకు అభివృద్ధి పనులు.	26700/-	K-2	5.00	668	10-5-62

రిజిస్టర్ కాంట్రాక్టర్లు కూడా టెండర్ పంపవచ్చును అయితే వారు పరిశ్రమ శెప్పేలోపున సాల్ టెక్స్, ఇన్‌కంటాక్స్ మరియు అనుభవపు సర్టిఫికెట్లు పంపి రిజిస్టర్ చేయించుకోవలెను

పని రోజులలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్. టి. సి.) తెలంగాణ, ముషీరాబాద్, హైదరాబాద్ నుండి ఫారంకు రు 5/- నగదు లేక మనియార్డరు ద్వారా తెప్పించి టెండరు షెడ్యూల్ పొందవచ్చును ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ తెలంగాణ వారి కార్యాలయంలో ఆఫీస్ వేళలలో బాధ్యులు తనిఖీచేసుకోవచ్చును.

హైదరాబాద్ 4-5-62

(ఎమ్. వి. సూర్యప్రకాశం) సూపరింటెండింగ్ ఇంజనీర్.